REGD. NO. M. 3152

24-4-53 శుక్రవారం

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 17 |
|---|---|---|



11—4—53 తేది ఢిల్లీలో జరిగిన భారతకిసాన్ సమ్మేళనం మహాసభకు హాజరైన ఆంధ్రసభ్యులు. ఎడమనుండి కుడికి: కొమ్మారెడ్డి సూర్యనారాయణ, బి. రాజగోపాలరావు, గౌతు లచ్చన్న, వై. ఆదినారాయణరెడ్డి.

## ఆంధ్రరాష్ట్రానికి — —

# కౌన్సిల్ అవసరమా?

### కౌన్సిల్ లేకపోయినా తాము మాత్రం శాసనసభ్యులుగా వుండాలట!

అసలు ప్రజాస్వామ్యంలో ఎగువ శాసన సభ అనేది అర్థంలేని విషయం.

విజ్ఞానవేత్తలు, కళాసిద్ధులు, మేధావంతులైన అనుభవజ్ఞులు ఎన్నికలలో పోటీచేసి విజయం పొందలేరని, వారి అనుభవము, సేవ, మేధస్సు శాసనములు చేయుటలో వాంఛనీయమని, అలాంటివారికొరకే ఎగువసభలు అవసరంగా వుంటుందనే అభిప్రాయంతో మన రాజ్యాంగంలో వీటికి అవకాశంకల్గచేశారు.

కాని అనుభవంలో మాత్రం వీటిప్రాముఖ్యత ఏమీ కనుపించడంలేదు. ఎన్నికలలో పరాజయం పొందినవారు, ప్రజలముందు నిలబడి సులభంగా ఎన్నిక కావచ్చుననుకోనివారు, ధనవంతులు... యిలాంటివారు తప్ప, రాతగిన వారెవ్వరూ రాలేకపోయారు. అదీగాక ఈ ఎగువ సభలకు యివ్వదగిన ప్రాముఖ్యం కూడా ప్రభుత్వంలో వుండే నాయకులు యివ్వలేకున్నారు. ఇటీవల మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ, కౌన్సిల్ ఆఫ్ స్టేట్సులో సభ్యులుచేసే ప్రసంగాలు తాను పూర్తిగా తెలుసుకోలేక పోతున్నానన్నారు. అసలు ప్రజలదృష్టిగాని, ప్రభుత్వ దృష్టిగాని దిగువ సభలపైననే వుంటున్నది. అందువల్ల అనుకున్న ఆశయం నెరవేరకుండా, అధిక వ్యయంతో కూడిన యీ ఎగువ సభల ప్రయోజనమేమో అర్థంకాకుండా వున్నది.

కావలిస్తే, ఎగువసభలద్వారా శాసన నిర్మాణంలో భాగస్వాములు చేయాలనుకున్న పెద్దవారిని, నామినేషన్ ద్వారా, దిగువసభలకే తీసుకొ రావచ్చు. అప్పుడు యోగ్యులువచ్చుటకు కూడా అవకాశముంటుంది.

ఆంధ్రరాష్ట్రంలోకూడా ఎగువసభ వుండాలని ఒక రాజకీయవర్గం యిటీవల ఢిల్లీకి వెళ్ళి వచ్చింది. ఈ రాజకీయవర్గం ప్రధానికి సమర్పించిన విజ్ఞప్తిలో, ఏ కారణంచేతనైనా కౌన్సిల్ ఏర్పాటుచేయని సందర్భంలో, ప్రస్తుతం మద్రాసు కౌన్సిలులోవున్న ఆంధ్ర సభ్యులను, ఆంధ్ర శాసనసభ్యులుగా పరిగణించాలని విజ్ఞప్తిచేశారు.

తమిళ సభ్యుల సంగతి అటుంచి, తెలుగు

● కొరవ 12 పేజీలో

# గూడూరు శాసనసభ్యత్వం: సంజీవరెడ్డిగారి విషయం.

10–4–53 తేది జమీన్‌రైతులో గూడూరు స్థానానికి పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు రాజీనామాపెట్టి సంజీవరెడ్డిగారికి స్థానమిస్తారా? అనే వార్త ప్రకటింపబడింది.

తర్వాత విచారించగా, గోపాలకృష్ణారెడ్డిగారిని విచారించగా తనకేమీ తెలియదన్నారు. ఏ. సి. రెడ్డిగారినడుగగా యీ ప్రసక్తి ఎక్కడారాలేదనీ, తనకు తెలియదన్నారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికికూడా యీ విషయం చెవికిరాలేదట. విచారిస్తే యీవార్త గూడూరు తీవిజన్ లోని ఒకవ్యక్తికలవ బైటకు పొక్కినట్లున్నా, అది అతని స్వంతభావాగా వుంటుందేమోనని వూహించవలసియున్నది.

అసలు యీ ప్రసక్తికి అప్పుడే తొందరేమీ కనిపించలేదు. అక్టోబరు నాటికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతుంది. ఆనాటికి సంజీవరెడ్డిగారు మంత్రిత్వాన్ని స్వీకరిస్తారో, కేవలం లీడరుగా మాత్రం వుంటారో తెలియదు. ప్రధానమంత్రిత్వం కట్టబెడితేనేగాని ప్రకాశం పంతులు యీప్రభుత్వంలోకి రారు. ప్రధాని మంత్రిత్వం పంతులకిస్తే యిక రెండో ఒక మంత్రిగా సంజీవరెడ్డిగారుండరు. ఒకవేళ మంత్రిత్వంలోకి ప్రవేశించినా తర్వాత 6 మాసాలలోపు శాసనసభ్యుడుగా యెన్నిక కావలసి వుంటుంది. అంటే ఒక సంవత్సరం నాటి మాట. ఆదినం నాటికి సంజీవరెడ్డిగారి పలుకుబడి కావలసినంత వుంటుంది. యీనాటికే అద్దూరు బలరామరెడ్డివంటి వారు తమ రాజీనామా యిచ్చి పోటీలేకుండా చేస్తామని సంజీవరెడ్డిగారిని అడిగేటప్పుడు, ఆదినం యెన్నో అవకాశాలు లభించవచ్చు. కాబట్టి పోటీలేకుండా రావడానికి యెన్నో అవకాశాలున్నప్పుడు, నికరం పోటీవుండి, గెల్వడం దుస్తరం అనే స్థానానికి సంజీవరెడ్డిగారు వస్తారనడం కల్ల. అసలు యిప్పుడంతా ఆ ప్రసక్తి వుండదేమో. ——

# రామతీర్థంలో తుపాకికాల్పులు

పంచాయితీ ఎన్నిక సందర్భంలో యిరు వర్గాల మధ్యవచ్చిన ఘర్షణను, ఉద్రేకపూరిత వాతావరణాన్ని అదుపులోకి తెచ్చుటకు పోలీసువారు రామతీర్థంలో 17 తేది రెండుసార్లు తుపాకి కాల్పులు సాగించవలసి వచ్చింది.

ఈ పంచాయితీ ఎన్నిక వరిటి, రామతీర్థం, సీతారెడ్డిపాలెం, మన్నెవాగు, పొన్నలూడి, పొన్నలూడి పెదపట్టపుపాలెం మున్నగు ఏడు గ్రామాలకు సంబంధించినది మొట్టమొదట ఎన్నిక 18–2–53 అని ప్రకటించబడింది కాని అధ్యక్ష ఎన్నిక నామినేషన్లకు గడువురాలనందున, దాన్ని 17–4–53 కు వాయిదా వేశారు. సభ్యుల ఎన్నికమాత్రం జరిగిపోయింది.

రామతీర్థంలో అనాదిగా గ్రామపార్టీలు వుంటున్నాయి. ఈ ఎన్నికలోకూడా ఆ పార్టీలు తలెత్తి మొగ్గుల పోటీచేయ దలచారు గాని, తర్వాత రాజీపడి, పుచ్చలపల్లి పెంచలరెడ్డిగారిని పోటీ పెట్టదలచి, ముందుచేసిన వాగ్దానం ప్రకారం పట్టపుపాలెం అభ్యర్థి తమారి ఆదెయ్యను విరమింపచేయ్యమని అల్లూరు పెసిడెంటు కాటంరెడ్డి సీతారామిరెడ్డిగారి నడిగారని, అతను అట్లే చేస్తానన్నాడని, దానితో పెంచలరెడ్డిపక్షం ప్రయత్నంలేకుండా తాత్సారంగా వుండినదని, 17 తేది 12 గంటలకు ఎన్నిక జరిగినట్టు, ఆదెయ్య గెల్చినట్టు ప్రకటించబడిందని, దానితో రామతీర్థం గ్రామ

● కొరవ 12 పేజీలో

బహుశ
మే నెల
17 తేది వుండవచ్చు
చింతామణి

రేలంగి
కనకం
నల్ల రాంమూర్తి
ఇంకా

విద్యాలయ ఆవరణంలో
వేసియుండు పందిరిలో

ప్రవేశరుసుము:
రూ. 10, 5, 3, 2, 1

# ఎస్టేటు డ్యూటీతోపాటు వారసత్వపుపన్నుగూడా విధించాలె

## కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్టేటు డ్యూటీ బిల్లు పరిశీలన

ఒక వ్యక్తి మరణించిన తరువాత అతని ఆస్తిపై విధించబడు పన్నును మరణశుంకం అంటారు. మరణశుంకాలు రెండువిధాలు. ఒకటి ఎస్టేటు డ్యూటీ. ఈ రకపు పన్ను చనిపోయిన వ్యక్తి ఆస్తి మొత్తంపైన అతని వారసులకు చెందకమునుపే విధించబడుతుంది. రెండవది వారసత్వపు పన్ను. ఇది మరణించిన వ్యక్తి ఆస్తి అతని వారసులకు సంక్రమించిన తరువాత ఒక్కొక్కరికి చెందిన ఆస్తినుండి వసూలు చేయబడుతుంది. ఇటీవల పెలక్టు కమిటీనుండి వెలువడి మన కేంద్ర ప్రభుత్వము త్వరలో విధించనున్న పన్ను పైచెప్పినవాటిలో మొదటిదైన ఎస్టేటుడ్యూటీ. ఈ పన్ను యే రేట్ల ప్రకారము విధించబడేది యింకా నిర్ణయము కాలేదు. పన్ను విధించబడే ఆస్తి విలువ యెక్కువగుకొద్దీ విధించబడే పన్ను రేటుకూడా పెరుగుతూవుంటుంది.

అభివృద్ధి కరమైన అన్ని పాశ్చాత్య దేశాలలోను, అమెరికాలోకూడా మరణశుంకాలు యేదోవొక రూపంలో ఆచరణలో నున్నవి. బ్రిటనులో ఎస్టేటు డ్యూటీ, వారసత్వపు పన్నూ రెండున్నూ అమలులోనున్నవి. కాని వాటి రెంటిలోను ఎస్టేటుడ్యూటీకే యెక్కువ ప్రాముఖ్యత వున్నది.

### వ్యవసాయ భూములమీద

మన రాజ్యాంగము ప్రకారము కేంద్ర ప్రభుత్వమునకు వ్యవసాయ భూములపై పన్ను విధించే అధికారములేదు. ఆ అధికారము రాష్ట్ర ప్రభుత్వములకు మాత్రమేవున్నది. కాని యే రాష్ట్రమైనా యీ అంశాన్ని గురించికూడా శాసనము చెయ్యమని కేంద్రాన్ని కోరవచ్చు. ఆవిధంగా కోరినప్పుడు మాత్రమే కేంద్రము చేసిన శాసనము వ్యవసాయ భూములకుకూడా వర్తిస్తుంది. బొంబాయి, ఉత్తరప్రదేశ్ మున్నగు రాష్ట్రాలన్నీ, వ్యవసాయ భూములకుకూడా యీ శాసనం వర్తించునట్లు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరివున్నవి కాని మన రాష్ట్రము యింకా కేంద్రాన్ని ఆవిధంగా కోరలేదు. కోరనంతవరకు ఎస్టేటుడ్యూటీ మన రాష్ట్రంలోని వ్యవసాయభూములకు అనువర్తించదు. పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ యీ ఎస్టేటుడ్యూటీ బిల్లుకు ప్రథమస్థానం యిచ్చింది కాబట్టి, మన మద్రాసు శాసనసభకూడా అవసరమైన తీర్మానాన్ని త్వరలో గావించగలదని మనం ఆశించవచ్చు.

### మరణసుంకాలు తెచ్చే మార్పు

పన్నులలో కొన్ని ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చేవిమాత్రముగానే వుంటవి. కొన్ని ఆదాయాన్ని తెచ్చేటట్లుగాకుండా సంఘములోని ఆస్తిపంపకము విధానములో మార్పు తెచ్చుటద్వారా ఒకవ్యక్తికీ మరియొకవ్యక్తికీ వున్న ఆస్తులలోని భేదాలను తగ్గించుశక్తి కలవిగా వుంటవి. అమ్మకపు పన్నులాంటివి కేవలము ప్రభుత్వానికి ఆదాయము తెచ్చుటకు మాత్రమే వుపయోగిస్తవి. ఇలాంటి పన్నులను మొదట ప్రభుత్వానికి చెల్లించేదొకరు, నిజంగా దానిభారాన్ని మోసేది మరియొకరు. వాటివలన సంఘములో కోరదగిన మార్పులు యేమిన్నీ రావు. ఏపన్నువల్లనైనా సంఘానికి కలుగు మేలు, ఆపన్నువలన వ్యక్తులమధ్య ఆస్తులవిషయంలోవున్న తారతమ్యాలను తగ్గించుశక్తిని బట్టి వుంటుంది. అలాంటిమార్పును తీసుకొనిరాగలిగిన పన్నులలో మరణసుంకాన్ని మొదట చెప్పుకోవలసివుంటుంది. ఎస్టేటుడ్యూటీ అని, వారసత్వపు పన్నులని సాంకేతికంగా రెండు విధాల పన్నులున్నా వాస్తవంగా రెండున్నూ వారసత్వముపైన విధించబడు పన్నులే. మరణించినవాని ఆస్తి వారసులకు సంక్రమించకపూర్వము పన్ను విధించినా, లేక అది వారికి చెందినతరువాత వసూలుచేసినా పన్ను వసూలు చేయబడుచున్నది ఒకరుచేత సంపాదించబడి అతని అనంతరము మరియొకరికి సంక్రమించు ఆస్తి నుండి మాత్రమే. నేడు సంఘంలో ఆస్తులవిషయంలో వున్న అర్థరహితమైన భేదాలకు మూలకారణము వారసత్వము. అలాంటి వారసత్వముపై పన్నువిధించి సంఘముపై దాని ప్రభావాన్ని తగ్గించుట ప్రతి పౌరుడున్నూ కోరదగిన విషయము కాని యీ వుద్దేశము

శ్రీ పి. వి. రమణారెడ్డి
బి. ఎ., ఎల్. ఎల్. బి.

యెంతవరకు కొనసాగుతుందన్న విషయము యెక్కువగా పైపన్ను విధించే పద్ధతినిబట్టి వుంటుంది.

### పొదుపుచేయడం తగ్గుతుందా?

మరణసుంకాలు విధించుటవలన ప్రజల ఆదాయంలోనుండి పొదుపుచేయడం తగ్గుతుందని, దానివలన పెట్టుబడి లోపించి వుత్పత్తి కుంటుబడుతుందనే వాదమొకటివున్నది. కాని యీ వాదము సరియైనది కాదు. తమ మరణానంతరం తాము సంపాదించిన ఆస్తినుండి కొంతభాగము ప్రభుత్వము తీసుకొంటుందన్న మాత్రాన యెవ్వరు కాని మిగిలించటాన్ని వదలుకోరు. ఈవిషయంలో యిన్కంటాక్సుకంటె మరణసుంకాల విషయంలో యేమీ మార్పువుండదు. ఇన్కంటాక్సు విషయంలో ఆదాయం మిగిలించకపూర్వమే తమ ఆదాయంలో కొంతభాగము ప్రభుత్వానికి చెందితే, మరణసుంకాల విషయంలో మిగిలించిన తరువాత చాలాకాలానికి గాని దానిలో కొంత ప్రభుత్వానికి చెందదు. తరువాత పెట్టుబడివిషయము:- వ్యక్తులచేతిలోని ఆదాయము మాత్రమే పెట్టుబడిగా మారుతుందనిగాని, అది ప్రభుత్వపు చేతిలోనికి పోయిన తరువాత ఆవిధంగా జరుగదని అందువలన వుత్పత్తి తగ్గుతుందని అనుకోనవసరములేదు. ఒకవేళ ప్రభుత్వము తనచేతికివచ్చిన ధనాన్ని అంతటిని వుత్పత్తికొరకు వుపయోగించకపోయినప్పటికీ, వ్యక్తుల లాభాలకొరకు సాగించే వుత్పత్తికన్నా ప్రభుత్వముచేసే యితర ప్రయోజనకరమైనపనులు వాంఛనీయంగదా!

### ముఖ్యమైన లోపం

ఆస్తి పంపకములో కలిగే మార్పులదృష్ట్యా పరిశీలిస్తే మన ప్రభుత్వము విధించబోయే ఎస్టేటు డ్యూటీలో కొన్ని లోపాలున్నవి. దానిలో మొదటిది మరణించినవ్యక్తి ఆస్తి యెంతమందికి చెందుతున్నది పరిగణించబడదు. ఆ ఆస్తి వొక్కరికే సంక్రమించినా లేదా దాన్నే పదిమంది పంచుకొన్నా విధించే పన్ను రేటు వొకటిగానేవుంటుంది.

మరియొక లోపము ఆస్తి దాయాదుడైనవానికి సదరు ఆస్తి చెందకపూర్వము వున్న ఆస్తి లెక్కలోనికి రాదు. అందువలన అతడు లక్షాధికారియైనా లేక యేమిన్నీ లేని నిరుపేదయైనా ఒకే రేటు ప్రకారము పన్ను విధించబడుతుంది.

### వారసత్వపు పన్ను విధించాలె

ఎస్టేటుడ్యూటీలోవున్న యీ లోపాలు దానితోపాటు వారసత్వపు పన్నుకూడా విధిస్తే చాలవరకు తొలగిపోగలవు. వారసత్వపు పన్ను ఆస్తి వారసులకు చెందినతరువాత ఒక్కొక్కరికి చెందిన ఆస్తిని లెక్కలోకి తీసికొని విధించబడుతుంది. కాబట్టి ఆ పన్ను పొందినవారు యెంతమంది, వారికి పూర్వమున్న ఆస్తులేమిటి అన్న విషయాన్ని పరిశీలించుటకు అవకాశం వుంటుంది.

### రిగ్నానోస్కీము


ప్రస్తుతము ఎస్టేటు డ్యూటీ విధిస్తూ ప్రభుత్వముచేసే శాసనము ప్రకారము పన్నుకు పరిగణించు ఆస్తిలో యెంతభాగము మరణించిన వ్యక్తి స్వయంగా సంపాదించినది, యెంతవరకు అతనికి వారసత్వముద్వారా సంక్రమించినది అన్న తారతమ్యము తెలుసుకొనే అవకాశంలేదు. ఆస్తి అంతటిపైనా పన్నురేటు వొకటే. ఈవిషయాన్ని గుర్తించవలసినప్పుడు ఇటాలియను ఆర్థికశాస్త్రజ్ఞుడు రిగ్నానో మరణసుంకాలను గురించి తయారుచేసిన స్కీమును పరిశీలించుట యెంతైనా అవసరము. ఆ స్కీము ప్రకారము మరణించిన వ్యక్తి ఆస్తి మూడుభాగాలుగా విభజించబడుతుంది. మొదటిది అతను శ్రమించి సంపాదించినది. రెండవది అతనికి వారసత్వముద్వారా సంక్రమించి, తనకు యెవరి మరణానంతరము వచ్చినదో వారివల్ల సంపాదించబడినది. మూడవది యెవరి తరువాత తనకువచ్చినదో వారికిన్నీ వారసత్వముద్వారానే లభించినది. మొదటిరకపు ఆస్తిపై సామాన్యమైన రేటుతో పన్ను విధించబడుతుంది. రెండవరకపు ఆస్తిపై నూటికి యాభయిపాళ్లు ప్రభుత్వానికి పోతుంది. మూడవరకపు ఆస్తిని పూర్తిగా ప్రభుత్వము తీసికొంటుంది. ఈ స్కీము ప్రకారము యెవరు సంపాదించిన ఆస్తియైనా అది మూడు తరాల తరువాత పూర్తిగా ప్రభుత్వానికి చెందుతుంది. ఇలాంటి పన్నును విధించటమువల్ల నేటి సంఘములో ఆస్తులవిషయంలో, వ్యక్తుల మధ్యవున్న తారతమ్యాలు చాలావరకు తగ్గిపోతవి. వ్యక్తులలోకూడా ఎవరో సంపాదించిపెట్టినదానిని అనుభవిస్తూ సంఘానికి లాభకరమైన పనులేమిన్నీ చేయకుండావున్న వారిసంఖ్యకూడా చాలవరకు తగ్గుతుంది. వారసత్వమువల్ల యెవరికైనా సంక్రమించే ఆస్తి చాలాతక్కువగా వుంటుంది. యెవరికివారే మొదటినుండి శ్రమించి జీవించవలసిన అవసరము యెక్కువవుతుంది. దానికితోడు ప్రతివ్యక్తికిన్నీ తన సంతానానికి పైనే తనయొక్క ఆస్తినుంచి వెళ్లవలెనను కోర్కె వుంటుంది కాబట్టిన్నీ, తాను కష్టించి సంపాదించిన ఆస్తి తప్ప తక్కిన ఆస్తిలో చాలావరకు తన మరణానంతరము ప్రభుత్వము తీసికొంటుంది కాబట్టి ప్రతివాడున్నూ తనశక్తికొలది కష్టించటము జరుగుతుంది. కాని యీ రకపు పన్నును ఆస్తిపంపక విధానంలో పూర్తి మార్పును కోరు సోషలిస్టు ప్రభుత్వమే ప్రవేశపెట్టగలదు. అలాంటప్పుడు యెక్కువ ధనికులపలుకుబడితో కూడిన మన కాంగ్రెసు ప్రభుత్వము రిగ్నానోస్కీము ప్రకారము ఎస్టేటుడ్యూటీని విధించగలదని ఆశించలేకున్నాము.

### కానుకల పేరుతో ఎగవేత!

చెల్లించేవానిపైన చెల్లించవలసిన పన్నుభారము పడకుండావున్నంతవరకు దాన్ని చెల్లించకుండా తప్పించుకోవాలనన్న వుద్దేశము యెక్కువగా కలుగదు. కాని చెల్లించేవాడు దానిభారాన్ని కూడా మోయవలసినప్పుడు పన్ను చెల్లించకుండావుండుటకు వున్న మార్గాలన్నీ అన్వేషించటముజరుగుతుంది. ఇన్కంటాక్సులాంటి నూటిపన్నుల విషయంలో పన్ను యెగవేయుటకు జరుగుతున్న ప్రయత్నాలు అందరికి తెలిసినవిషయమే. ఎస్టేటు డ్యూటీవిషయములో యీప్రయత్నాలు యింకా యెక్కువవుతుంది. ఈపన్ను చెల్లించకుండా వుండేందుకు వున్న మార్గాలలోముఖ్యమైనది ఆస్తిని కానుకలరూపముగా యితరులకు సంక్రమింపజేయుట. ఇప్పుడు మన ప్రభుత్వము చేయబోయే శాసనము ప్రకారము యేవ్యక్తియైనా తన మరణానికి రెండు సంవత్సరాలకు పూర్వమే కానుకలద్వారా యితరులకిచ్చిన ఆస్తిపై ఎస్టేటు డ్యూటీ విధించుటకు వీలులేదు. అందువలన ప్రతివ్యక్తి తనవుంటున్న ఆస్తినంతటిని కానుకల

(మిగత 11 పేజీలో)

సిమెంటు రేకులు
మా వద్ద ఎల్లప్పుడు దొరుకును
మారడుగు పెంచలయ్యశెట్టి & బ్రదర్సు
సంతపేట — నెల్లూరు



శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)
పిల్లల లివర్ & ప్లీహ వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోన్ 85454
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి — కుంభకోణం.
☛ అన్ని మందుల షాపులలోను దొరుకును

# వ్యక్తులు మారితే ప్రయోజనంలేదు. దృక్పథంలో మార్పురావాలె!

## ఆపత్కాలంలో అధినేతగా ఆదుకొంటుండిన నజీముద్దీన్ పదభ్రష్టత!

### పర్యాలోకనం

★

పాకిస్థాన్ ప్రధాని నజీముద్దీన్ బర్తరఫ్ కావడాన్ని విస్మయపరిచింది. ఇంతటి నిరంకుశ చర్య జరుగుతుందని ఎవ్వరూ ఊహించను కూడాలేదు.

మొదటినుంచీకూడా నజీముద్దీన్ ఆపత్కాలంలో పాకిస్థాన్ అధిపతి అవుతుండేవాడు. పాకిస్థాన్ స్థాపకుడు జిన్నా మరణానంతరం, గవర్నరు జనరల్ గా నజీముద్దీన్ ఎంపికబడ్డాడు. అట్లానే లియాఖత్ హత్యపిదప, ప్రధాని పదవిని స్వీకరించాడు.

పాకిస్థాన్‌లో నజీముద్దీన్ ప్రభుత్వం అన్ని వర్గాల వ్యతిరేకతకు ఎక్కువగా గురియైంది. పార్లమెంటులో అవిశ్వాసం ప్రకటించబడలేదనేగాని, నజీముద్దీన్ ప్రజావిశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాడనే చెప్పవచ్చు.

తూర్పు పాకిస్థాన్, పశ్చిమ పాకిస్థాన్ వైరుధ్యం వెర్రి తలలెత్తింది. భాషాప్రశ్న వివాదరూపం దాల్చింది. దాన్ని తాత్కాలికంగా పరిష్కరించినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వానికి తలనొప్పిగా తోచింది. కాని ఆ సమస్య అపరిష్కృతంగా వుంది.

హిందువులు ముస్లిములు కలిసి వున్నంత వరకు, హిందువులపై కత్తికట్టుతూ ముస్లిం లంతా ఒకటిగా వుండేవారు. అది పాకిస్థాన్ నాయకుల దుష్టవిధానమనుకోండి. మత తత్వాన్ని పురికొల్పి, స్వార్థాన్ని సాధించుకున్న నాయకులకు, అదేవ్యాధే నేడు గొంతులో వచ్చి వెలగకాయగా పరిణమించింది. ఆ మత భేదాలే ముస్లిములలో ముస్లిములు పోరాడుకొనుటకు దారితీశాయి. దాని పర్యవసానమే లాహోరు కల్లోలాలు. దీన్ని అణచుటకు పాకిస్థాన్ ప్రభుత్వం ఎంత ఉక్కిరిబిక్కిరి అయిందీ మనకు తెలిసిందే!

అవిభాజ్య భారతదేశంలోని సారవంతమైన భూములు పాకిస్థానుకు పోయాయి. కొత్తలో కొంత సంతృప్తి కనబడ్డా ఆహారవిషయంలో



తానుచేసిన గవర్నర్ జనరల్‌చేత పదభ్రష్టుడైన పాక్ మాజీప్రధాని నజీముద్దీన్

## ఆంధ్రరాష్ట్రపుణ్యమా అంటూ అన్ని భాషారాష్ట్రాలకు ముక్తి

యీనాడు పాకిస్థాన్ అత్యంత క్లిష్టపరిస్థితిలో వుంది. జనపనారకు ధరలేదు. పత్తికి గిరాకీలేదు. క్షామం తాండవించింది. ప్రజలు అసంతృప్తులయిపోయ్యారు.

జిన్నా, లియాకత్ ఆలీఖాన్ వున్నంత వరకు యీ సమస్యలనుండి ప్రజల దృష్టిని మరలించి, ఆ సంతృప్తికి ఆందోళనకు ఆస్కారం లేకుండా చేయుటకు, కాశ్మీర్ సమస్యలాంటివి, ఇండియాపై యుద్ధప్రేరణ లాంటివి పురికొల్పి కొంతవరకు ప్రజలసానుభూతిని పొందుతుండినారు. ఆ దీక్ష గల ఆ నాయకులున్నంతవరకు వారికి ఎదురు చెప్పగలిగినవారు పాకిస్థాన్‌లో లేకపోయారు.

కాని యీనాడు ఆహారసమస్య, తూర్పు బెంగాల్ సమస్య, మత సమస్యలతోడు, పాకిస్థాన్‌లోని యితరనాయకుల వ్యతిరేకత నజీముద్దీన్ను పదభ్రష్టుణ్ణి చేశాయి.

నజీముద్దీన్ను పదభ్రష్టుణ్ణి చేయడంలో గవర్నరు జనరలు చర్య సాంకేతికంగా సమర్థనీయంగావచ్చు కాని రాజ్యాంగపెద్దలు యింతటి సాహసమైన కార్యాలకు ఎప్పుడూ ఒడిగట్టరు. పాకిస్థాన్‌లో జరిగిన యీ చర్య ఒక పెద్దకుట్రతో కూడినది. అట్టి అసాధారణమైనట్టిది కాబట్టే అందరిని ఆశ్చర్యచకితుల్ని చేసింది.

క్రొత్త మంత్రివర్గంలో బలుకుబడిగల రాజకీయవేత్తలకంటే, పరిపాలనానుభవంగల సమర్థులెక్కువగా వున్నారని ఒక పాశ్చాత్య పత్రిక వ్యాఖ్యానించింది. ఇక్కడ క్రొత్తమంత్రివర్గంలో వున్న వ్యక్తులనుబట్టి, పాకిస్థాన్ విధానంలో కొంతమార్పు వుండవచ్చని రాజకీయజ్ఞులు ఊహిస్తున్నారు.

పాకిస్థాన్ క్రొత్త ప్రధాని మహమ్మదాలీ యిప్పటివరకు అమెరికాలో రాయబారిగా వుండి, పాకిస్థాన్ అంతరంగిక ముఠా విభేదాలతో సంబంధంలేని వ్యక్తి. తాను ప్రధాని కాగానే భారతదేశంతో ఇతోధిక స్నేహసంబంధాలు నెరపగలనని ప్రకటించడమేగాక ప్రధానిస్వరూపానికూడా ఒకవ్యక్తి రంగ్రాకాడు. ఇంతకుముందు ఎట్లున్నా యిటీవల పాకిస్థాన్‌లో, యిండియాతో స్నేహం దృఢతరం చేసుకోవాలనే తలంపు అధికమైంది. మియా ఇఫ్తికారుద్దీన్ లాంటి నాయకులు యీ అభిప్రాయాన్నే ప్రకటించారు. ఇండియా, పాకిస్థానులు సంయుక్త రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని, కాశ్మీర్ కెనాల్ సమస్యలు సుహృద్భావంతో పరిష్కరించుకోవాలని, యిరుదేశాలు సుస్నేహ వాతావరణంలో పురోభివృద్ధి చెందాలనే అభిప్రాయం పాకిస్థాన్‌లో ప్రబలంగా వున్నది. అంతేమన ప్రధాని జవహర్లాలు నెహ్రూ యిటీవల సూచిస్తుండిన నిర్యుద్ధ ప్రకటనకూడా పాకిస్థాన్‌లో సానుభూతి ఎక్కువయినదన్న మాట.

క్రొత్త మంత్రివర్గంలో విదేశాంగ శాఖకు జఫ్రుల్లా ఖాన్ అట్లానే వున్నారు. కాని కాశ్మీర్ వ్యవహారాలమంత్రిగా నియమింపబడిన షోయబ్ ఖురేషీ నిన్నమొన్నటివరకు ఢిల్లీలో పాకిస్థాన్ హైకమీషనరుగావున్న వ్యక్తి. గాంధీజీ అనుచరుడుగావున్నవాడు. కాంగ్రెసు మంత్రివర్గంపట్ల భారతదేశంలోకూడా కొంత అభిమానాన్ని ప్రకటిస్తున్నారు.

కాని వ్యక్తులనుబట్టి విధానంలో పెద్ద మార్పు వుంటుందని ఆశించలేమేమో! ఇప్పటి

మిగత ఆఖరుపేజీలో

## గూడూరు న్యూస్‌రీల్

### కాలేజి స్థాపనాకృషి

19 తేది యిష్టాగోష్టి సమావేశం జరిగింది. గోపాలరెడ్డిగారుకూడా హాజరయ్యారు. ఈ జూలైలోనే కాలేజి నెలకొల్పవలెననుకుంటే మే 10 తేది లోపుగ దరఖాస్తు పెట్టుకోవలసి వుంటుందని, అందువల్ల ముఖ్యులైనవారితో సంప్రతించి, వారందరూ ప్రోత్సాహాన్ని వాగ్దానం చేస్తే, మే 2, 3 తేదుల్లో ముఖ్యుల సమావేశం జరిపి, కమిటీని ఎన్నుకొని, కార్యక్రమాన్ని నిర్ణయించవలసి వుంటుందని గోపాలరెడ్డిగారు చెప్పారు. సిద్ధయ్యనాయుడుగారు అందరితో సంప్రతించగలరని చెప్పారు. గోపాలరెడ్డిగారు తిరిగి 27 తేది గూడూరుకు వచ్చినప్పుడు యీ విషయం తేలవచ్చు.

* * *

### కృష్ణరావుగారి పదవీ విరమణ

అందరిచేత మంచివాడుగా పేరుపొందిన హెడ్మాస్టరు శ్రీశ్రీ కంఠం కృష్ణరావుగారి పదవీవిరమణ సందర్భంలో, వారి చిత్రపటావిష్కరణం, హైస్కూలు వార్షికోత్సవం, రేపు 27 తేది శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరుగబోతున్నాయి.

* * *

### అభ్యుదయ సమితి సన్మానం

పై సమితి యాజమాన్యమున 18 తేది శ్రీ ఉప్పల నృసింహశర్మగారికి, రామిరెడ్డి క్లబ్బులో సన్మానం జరిగింది. మహోపాధ్యాయ శ్రీ దుర్భాక శర్మగారు అధ్యక్షత వహించారు. "నేడు భావకవులు సారస్వత విప్లవము జరుగవలెనను చున్నారు. సరస్వతీవిహారమునకియ్యవి శృంఖలములై అంతరాయము కల్గిస్తున్నవని, వ్యాకరణము వ్యర్థమని వారంటున్నారు ఆద్యతన కవులలో ప్రాచీన వాఙ్మయపఠనమని మనవంటి వారు ఏ ఇద్దరో ముగ్గురో వున్నారు. మా తరావాత ఇట్టి విజృంభణము జరుగుగాక, అని ఆశిస్తున్నారు అధ్యక్షులు శ్రీ శర్మగారు. నృసింహశర్మగారి కావ్యములనుగూర్చి, అనువాదములనుగూర్చి, ధారణాశక్తినిగూర్చికూడా బులుసు సుబ్రహ్మణ్యశర్మగారు ముచ్చటించారు.

శ్రీ ముదివర్తి కొండమాచార్యులు, పడాల రామమూర్తిగారలు కవిని ప్రశంసిస్తూ వ్రాసిన పద్యాలు పఠించారు. శ్రీ కాండూరు కృష్ణమాచార్యులుగారు కవినిగూర్చి ప్రశంసా వాక్యాలు చెప్పారు.

సమితి కార్యవర్గసభ్యులు శ్రీ మునుపోలు రంగారెడ్డిగారు మాటకచేరీల్లో, సాహిత్య సత్రము కవికి సమర్పించి హారికవితను శ్లాఘించారు.

కవిగారు తన్ను సత్కరించిన సమితికి కృతజ్ఞత తెల్పారు. జి. కె. సుబ్రహ్మణ్యంగారి మంగళాచరణంతో సభ ముగిసింది.

• • •

### మద్రాసు మైకా అసోసేషన్

1953-54 కు మద్రాసు మైకా అసోసేషనుకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షులుగా, సి. వి. కృష్ణయ్యగారు వుపాధ్యక్షులుగా, పాశెపు దశరథరామరెడ్డిగారు కార్యదర్శిగా, దండిమూడి దశరథరామయ్యగారు కోశాధికారిగా; పి. సిద్ధయ్య, కె. యం. కె. రెడ్డి, సి. పోలారెడ్డి, యస్. సుందరరామరెడ్డి, యం. బాలకృష్ణారెడ్డి గారలు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

మా వి.

---


### యేలూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 291 of 1952. O. S. 228 of 1946.

(1) కొండేటి వెంకటేశ్వర్లు (died) (2) యీన బసవ వెంకటసుబ్బారావు [మైనరు N. F. తల్లి] వెంకటసుబ్బమ్మ (3) యీన వెంకటసుబ్బమ్మ సాకిన్. చాటపర్రు. E. D. M. C—వాదులు.

(1) అరిగెల నాగయ్య (died) (2) యీన రామయ్య (3) యీన పెదఅప్పయ్య (4) యీన చినఅప్పయ్య (5) యీన వెంకయ్య. సాకిన్, చాటపర్రు, E. D. M. C —ప్రతివాదులు.

యీడిగువ షెడ్యూలు దాఖలాస్తిరాస్తి ఏలూరు డి॥ ము॥ కోర్టులో 15-6-53 తేది పగలు 11 గం॥ లగాయతు సదరు కోర్టువారిచేలన వేలము వేయబడును. షెడ్యూలు:-

పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు తా॥ ఏలూరుసబ్ డి॥ లో చేరిన చాటపర్రు గ్రామం పెదమాలపల్లెలో: [తూ-ప] రాజవీధికి దక్షిణపు దిశను వున్నటువంటి ప్రతివాదుల స్వార్జితంకాపకు ప్రతివాదుల స్వాధీన స్వాధీనకములలో వున్న ఆస్తికి హద్దులు:- [తూ] గుడిపూడి వెంకయ్య కాపురంవున్న మాగంటి రాఘవేంద్రరావుగారి వగైరాలస్థలం [ద] మాలపల్లి చేలకు నీళ్లు వెళ్లే పంటకాలువ [ప] గుడిపూడి వెంకయ్య కాపురం వున్న గుత్తా రాజయ్యగారిస్థలం [ఉ] రాజవీధి. యీ హద్దుల మధ్య [తూ] అ. 54-0 [ద] అ. 22-0 [ప] అ. 55-0 [ఉ] అ. 22-0 చ॥ గ॥ 133-2 లు స్థలమున్నూ సదరు స్థలంలో ప్రతివాదులు వేసుకున్న ఐమూలవాసా సదరు యింటికాలూరు పైకప్పు, తలుపులు, ద్వారబంధములు, గోడలువగైరా యావత్తు కలపసామాను. ప్రతివాదులకు పూర్ణమైనహక్కులు వుండీవున్నవి ఏమీ లాగాబతులులేవు. సదరు ఆస్తి తరఖాస్తు కిమ్మతు తేలంఅగుచున్నది. సర్కారు బాకీ రు 130-0-0 లు

—కంఠంమెట్ల నారాయణరావు,
వాదుల వకీల్.

# కీలకస్థానంలో పీఠంవేసికూర్చున్న నాగాజాతి!

## వీరోచితము, వుపద్రవకరమైన ఈజాతిని మచ్చికపరచుకోడం అవసరమే

ఇండియా యీశాన్య సరిహద్దులో అత్యంత కీలకస్థానంలో పీఠంవేసి కూర్చున్న నాగాజాతి యిండియాప్రభుత్వ అధికారంక్రిందకు రాకుండడం, వారిలో భారత దేశంపట్ల విరోధభావం కొందరు కలిగిస్తుండడం ప్రమాదకరమైన విషయం. నాగాల సమస్య భారతదేశానికెంత ముఖ్యమైందో, బార్మాకుగూడా అంత ప్రధానమైనదే. అందువల్లనే భారతప్రధాని నెహ్రూ, బర్మాప్రధాని నూ యిటీవల ఆ ప్రాంతంలో పర్యటించారు. నాగాల యీ సమస్యనుగూర్చి, అప్రాంతంలో పర్యటించి, ప్రత్యక్ష అనుభవం కలిగివున్న, భారత ఆదివాసిసంఘ కార్యదర్శి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు యీవ్యాసంలో వివరిస్తున్నారు. ఈసమస్య అత్యంత ముఖ్యమైనదని, దీనిపట్ల యిండియా, బర్మా ప్రధానులు శ్రద్ధవహించడం ముదావహమని, నాగాలు ఢిల్లీ అధికారానికి లొంగక తప్పదని రాఘవయ్యగారి అభిప్రాయం.

సం. జ. రై.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య
బి. ఏ., బి. ఎల్.

బర్మా ప్రధాని, ఇండియా ప్రధాన మంత్రి ఇటీవల యిండియా బర్మా సరిహద్దులలో వుండే నాగాజాతిని సందర్శించి రావడం యిండియా స్వాతంత్ర్య చరిత్రలో మరియొక ప్రధాన ఘట్టం. బర్మా కమ్యూనిస్టులైనా కడగనీడలో కష్టపరచిన విధాన ఏ పూట కా పూట ప్రాణం అరచేతిలో పట్టుకొని కాలం గడుపు తున్నది ఇండియాకూడా తన ఈశాన్య పొలి మేరలో యిట్టి వుపద్రవాన్ని ఎదురుచూస్తూ వున్నది. ఇటువంటి సమయంలో యీ నాయకులిద్దరూ, విరోధులుకాకపోయినా స్నేహితులుమాత్రం కానటువంటి నాగాలతో సంబంధ బాంధవ్యాలు ఏర్పాటుచేసుకోడానికి ప్రయత్నించడం ముదావహం.

బర్మానాగాలను కెకిల్లంటారు. బర్మాలో గాని, యిండియాలోగాని వుండే నాగాల మొత్తం 5,70,000 అని నాగా స్వతంత్రవాదుల నాయకుడైన ఫైజో అంచనా.

### బర్మానాగాలు

బర్మా నాగాలు మరొక ఆటవికజాతియైన కరేన్లతో చేరి బర్మా ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రత్యేకరాష్ట్రాన్ని ఏర్పాటుచేసుకో వాలని సుమారు 6, 7 సంవత్సరాలనుండి పట్టు బట్టి నిరంతరం పోరాడుతున్నారు. వీరికి నైగా

కరెన్లు కలిసి బర్మా ప్రభుత్వంపైన దండెత్తి రాజధానిరంగూను ప్రభుత్వ సేనలను తరిమి, రంగూనుకు పదిమైళ్ల దూరంలోవుండే మంచి నీటి జలాశయాలను స్వాధీనపరచుకొన్నప్పటి బర్మా ప్రభుత్వం యింకా మరువలేదు. ఇటీవల కొన్ని రోజుల ప్రభుత్వానికి కరెన్లకు మధ్య జరుగుచున్న పోటీకి ఫలితం యింకా సందిగ్ధమే!

### ఇండియానాగాలు

ఇక ఇండియా నాగాల వైఖరిని కొంత గమనిద్దాం. ఇండియాకు స్వతంత్రమొచ్చినప్పటి

తోరణాలను యింటిముంగిట కట్టుకొనే ఆచారం ఈనాటికీ అడవులలో వుంది. ఇట్టి ప్రాచీనమైన, ఒకవిధంగాచూస్తే వుపద్రవకరమైన ఆదిమ జాతిని మచ్చిక పరచుకోవడం ప్రధానులిద్దరికి అత్యవసరమని అంగీకరించవలసివస్తే. ఒక తేకే చీఫాకు మరకు పాల్పడకపోయే సంద ర్భంలో, రాబోయే యుద్ధాలలో నాగాజాతి వహించగల ప్రాముఖ్యత ప్రశ్నించేయదగింది కాదు.

### నాగాలపై ఇండియాప్రభుత్వ అధికారంలేదు!

ఇండియా సరిహద్దులలోవుండే నాగాలపైన యిండియా ప్రభుత్వ అధికారం ఎన్నడూ పూర్తిగా చలామణి అయివుండలేదు. నాగా కొండ ప్రాంతాల్లో ఇంఫాల్, కోహిమా నగ రాలవరకు సురక్షితంగా ఏ పోలీసైనా ప్రయాణం చేయవచ్చు. అవతల ఏ ప్రభుత్వమూలేదు. ఎవ్వారికివారే అధిపతులు. జిల్లాబోర్డులని పంచాయతీ బోర్డులనివుండవు. ఏ రెండుగ్రామాలు కూడా కలసి కట్టుగా వుండలేవు. నాగాగ్రామంలో 21 సంవత్సరం పైబడ్డవాళ్లందరూ పెద్దలే. వీళ్లకు కూడా గ్రామపెద్దని, కులపెద్దని వుండరు. పెద్దలంతాకలసి గ్రామంలోవుండే యావత్తు భూమిని గ్రామస్థుల అవసరాలనుబట్టి పంచు కుంటారు. కొత్తభూములను చేస్తూవుంటారు. ఏ ముఖ్యవిషయాన్ని తీర్మానించవలెనన్నా అందరూ సమావేశం కావలసిందే. ఇరుగు పొరుగు గ్రామాలతో విరోధాలు సాధించినా, సంబంధాలు పెట్టుకున్నా, నాగా పెద్దలంతా కలసి తీర్మానించవలసి వుంటుంది. ఇంత స్వాతంత్ర్యాన్ని కొలసంవత్సరాలనుండి అనుభ విస్తుండే నాగాలకు ప్రభుత్వమనేది, అధికారుల పెత్తనమనేది, మరొకరికి పన్నులు చెల్లించడ

# ఇండియా, బర్మాప్రధానుల పర్యటన ప్రాముఖ్యం

కమ్యూనిస్టుల మద్దత్తు నిన్న మొన్నటివరకు ఎంతయినా వుండినది. కరెన్లు ప్రత్యేక జాతియని, బర్మియులతో కలసి మెలసి, లేక లోబడిగాని వున్నందువల్ల తమ అభ్యున్నతికి అవరోధం కలుగుతున్నదనే భావమే యీ పోరాటానికి ముఖ్యకారణం. ఇట్టి భేదభావాన్ని కల్పించింది క్రైస్తవ మిషనరీలని కొందరంటారు. కాని కమ్యూనిస్టులని కొందరంటారు. బర్మాకు స్వతంత్రమొచ్చిన మరుక్షణంనుండి కమ్యూనిస్టుల

నుండి, దేశమంతా ఢిల్లీకి లొంగిపోయినప్పటికీ అయిదులక్షల ప్రజలుగల నాగాజాతిలో ఏ కొద్దిమందో తప్ప మిగతవారంతా భీష్మించు కొని కూర్చున్నారు. అంతటితో పోక 1951 లో దేశమంతటా జరిగిన ఎన్నికలలో వారు సహకారం సంబంధం పెట్టుకోమన్నారు. ఇండియా రాజ్యాంగాన్ని దొమ్మరగడతోకూడా తాకనైనా తాకమన్నారు. తిరుగుబాటి చేరన్నారు. తమ సంస్కృతి ప్రత్యేకమన్నారు. ఢిల్లీ ప్రభుత్వం తమ పురోభివృద్ధికి ప్రబలమైన నిరోధమన్నారు. ఈ చిచ్చు పెట్టిందికూడా

# నాగాజాతి ఢిల్లీఅధికారానికి లోబడక తప్పదు

క్రైస్తవ మిషనరీలని ప్రధానినెహ్రూ అభిప్రాయం. కమ్యూనిస్టులకుకూడా కావలసినంత సంబంధం వున్నదని అస్సాం ప్రభుత్వం యొక్క దృఢమైన నమ్మకం.

### నాగాజాతి ప్రాముఖ్యత

నాగాజాతి ఇండియా బర్మా సరిహద్దుపైన పీఠం వేసుకొని కూర్చున్నది. అహింసాసిద్ధాంతాన్ని యీజాతి ఎప్పుడూ అంగీకరించలేదు. శాత్రవుల పెనిమిటి యుద్ధంలో తరిగిన తలను తెచ్చి చూపిస్తేగాని నాగాకన్య వరించదు. ఎన్నితలలు నరకునిసి జీవితకాలంలో నరికితే అన్నితలయాలను తన దుప్పటిపై గర్వంగా రంగునూలుతో చిత్రించుకొని నాగావీరుడు తన పేరు ప్రతిష్టలను ప్రకటించుకొంటూ వుంటాడు. శాత్రవమారణం చేసిన నాగాలకు స్వర్గం తప్పదని వీరి నమ్మకం. ఇట్టి సంస్కృతి అనాదినుండి అలవాటు నాగాగ్రామాలలో యిప్పటికీ తలతరగడం పరిపాటి. వున్నట్టుండి పెంటు పొలంకోసరం రెండుగ్రామాలవారు పాలిపోర తగవులో తగుల్కొని యుద్ధరంగం లోకి ప్రవేశించి.ఏ యూరొకెండ తలలో తమస్థాని విజయచిహ్నంగా తమ గ్రామస్థులతో చేర తాళములతో పూరేగి ఇదిలమైపోవుదరకు కలల

మనేది, వారి వుత్తర్వులకు లోబడడమనేది కేవలం అర్థంగానివిషయాలు. ఆకాశంలో పక్షి విహారించినట్టు, అడవిలోవుండే మహావృక్షం ఆకాశాన్ని అందుకోడానికి ప్రయత్నించినట్టు, నాగాలు తమ స్వతంత్రాన్ని అనుభవించడానికి ప్రయత్నించడంలో, మిషనరీలయొక్క, కమ్యూనిస్టులయొక్క ప్రోద్బలమే గాదు ముఖ్య కారణం.

### స్వతంత్రనాగా దేశవాంఛ: నెహ్రూ నిరాకరణ

ఫైజో ఢిల్లీకివెళ్లి నెహ్రూగారిని కొన్నాళ్ల క్రింద కలుసుకున్నాడు. తన భూభాగాన్ని ఇండియా సరిహద్దులనుండి ప్రత్యేకించకోరాడు. నాగాలు వెనుకబడి వున్నప్పటికీ, ఇండియా ప్రభుత్వం యివ్వదలచిన ఆర్థిక సహాయం తను కవసరంలేదన్నాడు. కొండలతోను, గుట్టల తోను ఘోరమైన అరణ్యములతోను లక్షల కొలది నాగావీరులతోను నిండియున్న నాగా దేశంలో తను కొట్టి సైన్యసహాయంకూడా అవ సరముండదన్నాడు. తమరిని పూరక వుండనిస్తే చాలునని కోర్కెచెప్పాడు. నెహ్రూ యిందుకు

● తరువాత 9 పేజీలో



కామినియానూనె (రిజిస్టర్డు)
శిరోజములకు – మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె
వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను - మెదడును చల్లబరచి - వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును - శిరోజములకు అందమును - కాంతిని కలిగించి సుగంధ పరిమళములచే మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.
ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]



ఆకర్షణీయము ప్రజానురంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందం నొందుడు.
సువాసన నొసగుటయందు అసమాన ఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్నిబొట్లు మీచే రుమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును
శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.
AGENTS:- Anglo-Indian Drug & Chemical Co, BOMBAY

# పంచాయితీ ఎన్నికల్లో కమ్యూనిస్టు శాసనసభ్యుల ప్రమేయం!

## అన్నిచోట్ల శృంగభంగం తప్పలేదు

### పొదిలి, ఇందుకూరుపేట, కొండపి, ముప్పవరం మున్నగు పంచాయితీల ఎన్నికల ఫలితాలు!

పంచాయితీ ఎన్నికల్లో రాజకీయపార్టీలేవి అధికారయుతంగా పోటీచేయుడంలేదు. కాని ఎన్నుకోబడేవ్యక్తులు సాధారణంగా ఏదో ఒక పార్టీకి అభిమానులై వుంటున్నారు. ఈ ఎన్నికలు కేవలం స్వేచ్ఛగా బయటవారి ప్రమేయం లేకుండా జరగవలసినవి. అందువల్లే కాంగ్రెసు వారుగాని, మరే ఇతర ప్రజాస్వామ్య పార్టీలవారుగాని ఈటి విషయం ఎత్తుకోడంలేదు. కాని కమ్యూనిస్టులుమాత్రం- వారి శాసనసభ్యులు, నాయకులుకూడా- యీ ఎన్నికలలో బహిరంగంగా పాల్గొంటూ తమపార్టీ అభ్యర్థులకు తీవ్రంగా ప్రచారంచేస్తూ, గ్రామాలలో అనవసర ఆందోళన, కలతలు కేకలేస్తున్నారు నెల్లూరుజిల్లాలో చూస్తే వీరినాయకులు, శాసనసభ్యులు పాల్గొనని పెద్ద పంచాయితీ ఎన్నికంటూలేదు. కాని ఓటర్లలో చెప్పరాని మార్పువచ్చింది. గతపర్యాయం ప్రజాస్వామ్యవర్గాల అనైక్యతవల్ల కమ్యూనిస్టులకు ప్రాబల్యం కలిగిందని వారు గ్రహించారు. అందువల్లనే యీ పంచాయితీ ఎన్నికలలో, నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు, కమ్యూనిస్టులు బలవత్తరమైన కేంద్రాలలోకూడా రాణించలేకున్నారు. రహస్య ఓటింగు పద్ధతైతే కమ్యూనిస్టులోస్తారు, అందువల్ల ప్రభుత్వం అమలునకేని చేతులెత్తే పద్ధతి ప్రవేశపెట్టిందని కమ్యూనిస్టులు విమర్శించారు, మైనర్ పంచాయితీల్లో పోనీండి, రహస్యఓటింగు జరిగిన ఏ మేజర్ పంచాయితీలోనైన వీరు రాణగలుగుతున్నారా? ఇరువురిమధ్య విభేదాలు కల్పించి వారి అనైక్యతతో తమబలంగా ప్రకటించుకొన్నారు కమ్యూనిస్టులు అని యీ పంచాయితీ ఎన్నికలు రుజువుపరచడంలేదా?

గ్రామస్థుల స్వేచ్ఛానుసారం జరగవలసిన యీ యెన్నికలలో పార్టీలు ప్రవేశించడం అనుచితం. ప్రతిచోటా శృంగభంగం పొందుతున్నా యీ యెన్నికలలో ప్రవేశించడమే గాకుండా, దౌర్జన్యచర్యలకుకూడా గడంగుతున్న కమ్యూనిస్టుల చర్యను మేము గర్హిస్తున్నాము

• • •

#### పొదిలె

పొదిలెలో పోటీ చాలతీవ్రంగా జరిగింది. నిన్న మొన్నటివరకు జిల్లాబోర్డులో కాంగ్రెసు సభ్యులైన రజాక్ సాహెబుగారు కమ్యూనిస్టు కా॥ రెడ్డి, యల్లమందయ్యల మద్దతుతోనూ, కాంగ్రెస్‌వాది మాకినేని నర్సయ్యగారు స్వతంత్రులుగా పోటీకిలబడ్డారు. మద్రాసునుండి

**పంచాయితీ ఎన్నికలు**

**(మరికొన్ని ఫలితాలు)**

శెక్కావుగట్టుకొని ప్రాతి రాత్రింబవళ్లు నిద్రాహారాలుమాని కమ్యూనిస్టు శాసనసభ్యులు పనిచేశారు. కాని ఏమి ప్రయోజనం? ఎర్రటోపీ సాహెబుగారు ఓడిపోయ్యారు. నర్సయ్య 900 ల మెజారిటీతో ఎన్నికయ్యారు.

పంచాయితీ ఎన్నికల్లో కమ్యూనిస్టు గాలి తగిలితే పరాజయం తప్పడంలేదు.

— ఓ. వి.

• • •

#### ఇందుకూరుపేట

పోటీలులేకుండా ఏకగ్రీవంగా ఒకళ్ళే ఎన్నుకుందాం అని ఒకనిజాదం లేవదీసి, కమ్యూనిస్టులు అన్నివర్గాలవారిని సమావేశపరచి పురుషోత్తమరావుపేరును వారే ప్రతిపాదించడం, ఏకగ్రీవంగా అ దరూ అంగీకరించడం జరిగింది. కాని ఒకరోజు గడిచేసరికి తమ వాగ్దానం అంగీకరించడంలేదని, తమ అభ్యర్థి వుండ వలసిందేనని పట్టుబట్టి, తమ విశ్వాసనిజాదంలోని బూటకాన్ని, తమ యదార్థస్వరూపాన్ని బయటపెట్టారు. పురుషోత్తమరావుగారేమో ఎన్నికయ్యారు, కమ్యూనిస్టు అభ్యర్థి పరాజయం పొందారు. పురుషోత్తమరావుకు సంబంధించి నాలుగు స్థానాలు, కమ్యూనిస్టులకు మూడుస్థానాలు వచ్చాయి.

— ఓ. వి.

• • •

#### కందుకూరు కమ్యూనిస్టు కంచుకోటల విచ్ఛేదం

కందుకూరు తాలూకాలో కొండపి, ముప్పవరం గ్రామాలను కమ్యూనిస్టు కంచుకోటలని వారు సగర్వంగా చెప్పుకుంటారు. ఆ కంచుకోటల పంచాయితీ యెన్నికలు 4,5 తేదులలో జరిగినవి. లోక్, కమ్యూనిస్టుపార్టీలమధ్య తీవ్రమైన పోటీ జరిగింది.

కమ్యూనిస్టుల తరఫున పార్లమెంటుసభ్యులు పిడుపాటి వీరరాఘవయ్య, నాగార్జున; శాసనసభ్యులు మాదాల నారాయణస్వామి (ఒంగోలు), యెలమందారెడ్డి, నాగిరెడ్డి వగైరాలంతా పూనికి పలువురుండా ప్రచారం చేశారు.

4 తేది ముప్పవరంలో ఎలక్షను జరుగు సమయంలో నాగిరెడ్డి అచ్చటే వుండినారు. కమ్యూనిస్టులు ఓడిపోయారన్నంతనే మరల కనుపించలేదు. యిచ్చట లోక్‌పార్టీ కొమ్ముల పాటి రామయ్యగారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

కొండపిలోకూడా లోక్‌పార్టీ అభ్యర్థి రావెళ్ల వెంకటరంగయ్య, నెక్కలి చెంచయ్య, గొట్టిపాటి చినవెంకటసుబ్బయ్య, పరాంకుశం శేషాచార్యులు, యానమదిని పెదకామయ్య గారలు ఎన్నుకోబడ్డారు. —ఏ. యస్. వి.

• • •

#### గుండెమడకల

ఉదయగిరితాలూకా గుండెమడకల పంచా

● కొరకు 8 వ పేజీలో

## అల్లూరు పంచాయితీ ఎన్నిక ★ ★ ★

# ఒక సోదరి ఆవేదన

10 తేది అల్లూరులో జరిగిన పంచాయితీ ఎన్నికలో, విద్యావంతురాలు, సంఘసేవాసక్తిగల ఒక స్త్రీ ధైర్యంతో ముందుకు వచ్చి అధ్యక్షస్థానానికి పోటీ జేస్తే, ఆమెపై విద్యావంతులు, ఆదర్శాలనుజెప్పే కొందరు ఎంత నీచంగా ప్రచారంజేసింది, ఆమెను ఓడించుటకు ఎన్ని వక్రమార్గాలు అవలంభించింది స్వయంగా చూచిన ఒక సోదరి తన అవేదనను వ్యక్తంజేస్తూ ఒక వ్యాసం వ్రాసింది. దాన్ని యథాతథంగా దిగువయిస్తున్నాము —సం. జ. రై.

చెప్పే మాటకు చేసేపనికి మధ్య చాలా దూరం వున్నదని మన నిత్య సంఘటనల వ్యవహారంలో అంటూవుంటాము. చెప్పేవి శ్రీరంగనీతులు, చేసేవి చెడ్డకార్యాలు అన్నట్లు యెదయిలా చెప్పటం మూలకంగా అనేకులు డాంబికప్రగల్భాలు పలుకుతారు. కాని ఒక్కటీ ఆచరణలో పెట్టలేరు సరికదా యెవరైనా ముందడుగువేస్తే చూచికూడ సహించలేరు. మొన్న మొన్న మా గ్రామంలో పంచాయితీ ఎన్నిక జరిగింది. ఆఎలక్షనులో నాకొద్దిపాటి అనుభవం యిచ్చట వివరిస్తాను.

ఒక గొప్ప యింటి విద్యావతి, స్వాతంత్ర దీక్షగల్గినయువతి, సకలసద్గుణ సంపన్న, నవీన భావపరిచయమున్న వ్యక్తి, మూర్తీభవించిన అపరశారదలాంటి వుత్తమురాలు, యెందరో స్నేహగుణ మూర్తి, మానవసేవే మాధవ సేవ అన్న ఆర్యోక్తి ననుసరించి సంఘసేవచేయాలని అభిలాషకలిగి ముందుకు వచ్చి ప్రెసిడెంటు పదవికి పోటీచేస్తే స్వార్థపరులు ఓర్వలేక అనేకమంది ఒక్కటై లేనిపోని కుట్రలుపన్ని స్త్రీజాతిని అవమానపరచారు. స్త్రీ ముందుకు

● కొరకు 8 వ పేజీలో

# బుచ్చి పంచాయితీ ఎన్నిక

## అవుల శేషారెడ్డిగారి జవాబు: దానికి సమాధానం

ఏప్రెలు 3 తేదిగల జమీన్‌రైతు పత్రికలో పై ఎలక్షన్నుగూర్చి కొన్ని సత్యదూరములగు విషయములు ప్రకటితమైనందున, యదార్థ విషయములు పాఠకులకు తెలియుటకు వ్రాయుచున్నాను.

| | |
|---|---|
| మొత్తము పోలయిన ఓట్లు | 3332 |
| అందులో మిగిలిపోయినవి | 1 |
| లెక్కకురానివి | 2 |
| ఇక మిగిలినవి | 3329 |

అందులో గోపాలకృష్ణారెడ్డిగారికి 1842 ఓట్లున్ను, నాకు 1487 ఓట్లున్ను వచ్చినవి. అనగా తేడా 355 ఓట్లన్నమాట.

ఇది పూర్తిగా వ్యక్తుల మధ్య పోటీగాదు, పూర్తిగా పార్టీలమధ్య పోటీయున్నూ కాదు. నామినేషనులకు ముందు రెండు ధనిక కుటుంబములమధ్య జరిగిన రాజీ సంభాషణలవలననూ, తర్వాత యేర్పడిన పరిస్థితులవలననూ, పోటీపడిన చేవకూరు పక్షము, పోటీపడని దొడ్లా పక్షముతో జరిపిన రాయబారములవలననూ, యీ పరిస్థితులేర్పడినవి. దొడ్లా పక్షమునకు చెందిన ఒక ముఖ్య వ్యక్తి (దొడ్ల వెంకటపర్వారెడ్డి) రెండవ పక్షమునకు యిచ్చిన వాగ్దానము దృష్టిలో వుంచుకొనినాపోలు దొడ్లాపక్షము వారు పూర్తిగా రంగములోకి దిగుటకు నిరాకరించిరి. అట్లే వారు రంగములోనికి దిగి పని చేయులేదు. అందువలన యిరుపక్షాలు హోరాహోరీగా పోరాడిరి అని వ్రాయుట అసత్యము. ఒక ధనిక పక్షము పోటీపడి రంగములోనికి దిగినప్పుడు ప్రజలమీద ఒత్తిడి వెక్కుటమైనది. ఇక రెండవపక్షముకూడా పూర్తిగా పాల్గొని

● కొరకు 8 వ పేజీలో





కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణడిపో!

మా "భుజ శేశ్వరిగులికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, మదిరివాతం, నరమ్ము, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల కొవధమునూతిరికే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినవి శ్రేయంచములో లేదు—

ఒక వారం౯ ఔషధము రు 7-0-0 ల ప్యాకింగ్‌పోస్టేజి వేరు

"ఆయుర్వేదకేసరి" – "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య

వారి ఫార్మసీ (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222 కాకర్లవారివీధి - నెల్లూరు

జమీన్‌రైతు

24—4—1953 :: శుక్రవారం
శ్రీ విజయ, వైశాఖ శుద్ధ ఏకాదశి

## సముచితమైన చర్య

దాదాపు పదిలక్షలమంది రైల్వే కార్మికులకు ప్రాతినిధ్యం వహించే రెండు సంఘాలు విలీనమై, ఒక్క సంఘంగా రూపొందడం, కార్మికుల శ్రేయస్సును అభిలషించే వారందరూ హర్షించదగిన విషయం.

అఖిలభారత రైల్వేమెన్ ఫెడరేషన్, రైల్వే కార్మికులకు అనాదిగా సేవచేస్తున్న సంస్థ. దీనికి యిదివరలో గిరిలాంటి కాంగ్రెస్ వాదులు నాయకత్వం వహించారు. కాని, నేటి నాయకులు నిర్బంధంలో వుండగా, యిదివరకే కమ్యూనిస్టుల ప్రాబల్యం హెచ్చి, శ్రేయస్సుకు భిన్నంగా, వారి రాజకీయ ఎత్తులకు అనుగుణంగా పోతూ, కార్మికులను తప్పుదోవ పట్టించుచుండుటను చూచి, యితర కార్మిక రంగాలలోవలెనే, ఇండియన్ నేషనల్ రైల్వేవర్కర్స్ యూనియన్ పేరుతో ఒక జాతీయ కార్మికసంస్థ నెలకొల్పబడ్డది.

కాని ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్‌లో కమ్యూనిస్టులు అనతికాలంలోనే పలుకుబడి పోగొట్టుకున్నారు. దాని నాయకత్వం సోషలిస్టులకు చిక్కింది. అప్పటినుండి అది కేవలం పార్టీ రాజకీయాలకు ఉపయోగపడకుండా, కార్మికుల క్షేమం, శ్రేయస్సుకూడా కనుగొనడం జరుగుతున్నది. దానికి జయప్రకాష్ అభినందనీయుడు.

ఇండియన్ నేషనల్ రైల్వేవర్కర్స్ యూనియన్ కాంగ్రెసు పలుకుబడిలో వుండే సంస్థ. నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏ ఆశయంతో స్థాపించబడిందో, యిదీ ఆ ఆశయంతోనే నెలకొన్నది. స్థాపించిననాటి పరిస్థితులు యిప్పుడు లేవు. దీని ఆశయమూ, కేవలం కాంగ్రెసును అనుసరించడమే గాదు, కార్మికుల కష్టనష్టాలనుగూర్చి విచారించి, వాటి నివారణకు పనిచేయడంగూడా!

అందువల్లనే, ఇంచుమించు ఒకే ఆశయంతో వుండే యీ రెండు రైల్వేకార్మిక సంఘాలూ ఒకటైతే వారి హక్కులు కాపాడుటకు ఎక్కువ అవకాశముంటుందనే అభిప్రాయం కలిగి, రాయబారాలుజరిగి, ఫలించింది. ఈ రెండుసంఘాలు విలీనమై నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ అనే క్రొత్త పేరుతో, పదిలక్షలమందికి ప్రాతినిధ్యం వహించే బలవత్తరమైన రైల్వేకార్మిక సంస్థగా, క్రొత్త రూపంతో, నూతన జవసత్వాలతో బయటపడింది. దీనికి యిరువర్గాల నాయకులను అభినందించవలసినదే.

ఏంతకాదన్నా, కార్మిక సంఘాలు రాజకీయ పార్టీల స్వార్థాలకు వుపయోగింపబడుతున్నాయి. అందువల్లనే కార్మికులకు జరుగవలసిన న్యాయం జరుగకుండాపోతున్నదని మా అభిప్రాయం. అమాయకులైన కార్మికుల బలాన్ని యిలా దుర్వినియోగపరచుతున్న నాయకత్వం కమ్యూనిస్టులకధికం. అసలు ఆ లాంటి దుస్సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టింది వారే! కేవలం కార్మికుల సంక్షేమమే ఆశయంగా కార్మిక సంఘాలు పనిచేస్తే, అది ప్రభుత్వానికి, కార్మికులకు యజమానులకుగూడా లాభదాయకంగా వుంటుంది.

రైల్వే కార్మికులకు సంబంధించిన సంఘాలలో కలిగిన యీ ఏకీకరణ, యితర కార్మిక సంఘాలలోకూడా కలిగి, అవి కార్మిక శ్రేయస్సనే సత్సాంప్రదాయాన్ని నెలకొల్పగల్గితే వారి మాటకు బలముంటుంది, సానుభూతివుంటుంది. ఈ కృషికి సోషలిస్టు నాయకులు, కాంగ్రెస్ నాయకులుగూడా పూనుకొందురుగాక!

చిత్రసమీక్ష ★★★

## ఆశాభంగాన్ని కల్గించిన 'కన్నతల్లి'

ఒక పుష్కరం క్రితం – న్యూథియేటర్స్ వారి హిందీసంస్థ అందించిన "హాగంధ్" చిత్రాన్ని ఒక్కసారి మీ స్మృతిపథంలోకి తెచ్చుకొని మీ ఊహలలో దర్శించండి. పెద్ద కొడుకుగా నటించిన కుమారి జమున్యాల్‌నీ, చిన్న కొడుకుగా నటించిన అశోక్ కుమార్‌నీ జ్ఞాపకానికి తెచ్చుకుంటే – ఈనాడు మనం నిర్మించిన 'కన్నతల్లి' స్టేండర్డ్ కనిపించిపోతుంది.

కన్నతల్లి చిత్రంలో ఆదినుంచి అంతం వరకూ మనకి 'కన్నతల్లే' కనిపిస్తుంది. హాగంధ్‌లో 'అన్న' పాత్రకి వున్న ప్రాధాన్యతనంతా పుణికి పుచ్చుకొని వరలక్ష్మి యౌవ్వనం నుంచి ముసలితనం వరకూ మారి, సెల్యూలాయిడ్ నంతా ఆక్రమించుకొంది. నిర్మాతలు వరలక్ష్మి నటనా విశేషాన్ని ప్రదర్శింపచెయ్యాలన్న ప్రధానోద్దేశంతో – హాగంధ్‌లోని విశిష్టసంఘటనలన్నీ 'శాంత' పాత్రకే అంటగట్టేశారు. అందువల్ల మిగిలిన పాత్రలు 'శిష్యత'ని అందుకోలేక పోయాయి. హాగంధ్ ఇతివృత్తం – యీవిధంగా ఖూనీ అయిపోయింది.

ఉన్నది ఉన్నట్లు ప్రకాశ్‌వారి "కన్నతల్లి"ని చూచుకుంటే మెంత్తానికి డిసపాయింటెడ్‌గానే వుండింది. కాలేజి హాస్టల్ అంటే అంత విపరీతమైందిగా మన తెలుగునిర్మాతలు సృష్టించడం చాలా శోచనీయంగావుంది. కాలేజీ హాస్టల్ అనుభవమున్న డాక్టరు రాజారావుగా 'పుట్టిల్లు' చిత్రంలో హాస్టల్‌ని అంత నీచంగా చిత్రించాడు. పూర్వం; అంటే సావుకారు చిత్రంలో కాలేజీ హాస్టల్ జీవితాన్ని ఎరుగని యల్. వి. ప్రసాదూ అలాగే చూపించాడు. 'కన్నతల్లి' చిత్రంలో, ఈ 1953 లో ప్రకాశరావూ కాలేజీహాస్టల్‌ని ఇంత అవమానకరంగానే చిత్రించాడు. హాస్టల్సులు యింత నీచంగా సృష్టించి, అభ్యుదయ దర్శకులనేవీరు విద్యార్థులకు ఎంత అపచారం చేస్తున్నారో ఆలోచించండి!

ఆయిదుగురు రచయితలు కలిసి 'కన్నతల్లి' రూపుని తమాషాగా రూపొందించారు. మాటలు పాటలు పలువిధాలుగా నడిచాయి. "చూడావా! చిటికికే నోచావా" అన్న పాట సాహిత్యం మంచిదా కాన పడ్డది.

సర్ గాన్సిస్టేట్‌లో పడివున్న వరలక్ష్మి నటన నిజానికి ఆశాభంగంగా ఉంది. నాగేశ్వరరావు నటన పూర్వపుటంతస్థుని దాటింది. ఇవాలేకే. మిగిలిన పాత్రలన్నీ మామూలే.

ఫోటోగ్రఫీలో లైట్ అండ్ షేడ్ ఎఫెక్ట్స్ పూర్తిగా స్పష్టంగా లేకపోయాయి. పెండ్యాల మ్యూజిక్ సో. సో. దర్శకుడు ప్రకాశరావు కొన్నిచోట్ల చెప్పుకోదగ్గ గొప్ప పోకడలు పోయాడు.

చిత్రాంతం విషాదకంతమైంది. "శుభం" అన్న అక్షరాలతో చిత్రాన్ని పూర్తిచెయ్యడం ఏమీ బాగాలేదు. కన్నతల్లి మరణిస్తే శుభమా? పూర్ డైరెక్టర్!

—మల్లార్

## మంత్రి రంగారెడ్డి

( 7 వ పేజీ తరువాయి )

కొండయ్యగారు తాలూకా రైతుసంఘం తరఫున 9 పేజీల మెమోరాండం సమర్పిస్తూ, ఆ తాలూకాలోని 31 నీటిపారుదల విషయాలను గూర్చి సమగ్రంగా నివేదించారు.

### మంత్రిగారి సమాధానం

మంత్రి రంగారెడ్డిగారు సమాధానంచెప్తూ గోపాలరెడ్డిగారు తనకంటే అనుభవజ్ఞులని, ప్రభుత్వంయొక్క ఆర్థిక పరిస్థితులు వారికి చక్కగా తెలుసునని, రెడ్డిగారన్నట్లు మన ప్రభుత్వం గత ఆరు సంవత్సరాల్లో 33 కోట్ల రూపాయలు నీటివసతులకోసం ఖర్చించిందని, కొందరు ప్రాజెక్టులకోసం చిన్న నాటిపట్ల పూర్తి నిరసనవహిస్తున్నారంటున్నారని, చిన్న చిన్న పనుల వల్లనయితే తాత్కాలిక ప్రయోజనాలు, పెద్దవి శాశ్వత ప్రయోజనాలు గావున ఆ దృష్టితో చూడవలసివుంటుందని, క్షామప్రాంతాలకు ముందు జీవనదుల నీటిని వుపయోగించవలెనని, మిగిలితే తక్కిన ప్రాంతాలకివ్వవచ్చని, నందికొండకు తాను వ్యతిరేకిని కానని, కృష్ణా జలాలు అన్ని జిల్లాలలో క్షామప్రాంతాలకు (గుంటూరు, నెల్లూరుజిల్లాలతోగూడా) ముందు వుపయోగపడవలెనని తన అభిప్రాయమని, మద్రాసు ప్రభుత్వ అభిప్రాయం గూడా అదేనని, ఖోస్లా కమిటీ సూచించినట్లు కె. సి. కెనాలు యిక ఆనకట్ట నీటిని పెంచడానికి చెప్పే సూచన సరిగాదని, రెండు వేల ఘనపుటడుగుల నీటికంటే హెచ్చుగా ప్రవహించదని, అందువల్ల నెల్లూరుజిల్లాలోని కనుపూరు, కావలి కాలువలకు దానిద్వారా నీరు సాధ్యపడకపోవునని; అదిగాక కె. సి. కెనాలు వెడల్పుచేయుటకు నాలుగుకోట్లవుతుందని. ప్రయోజనంలేనిదానికి యిప్పుడు నాలుగుకోట్లు ఖర్చుపెట్టడానికంటె ఖోస్లా సూచనప్రకారం పంచవర్ష ప్రణాళిక రెండవ దశలో కట్టవలసిన సిద్ధేశ్వరం ఆనకట్ట నిర్మాణంచేస్తేనే బాగుంటుందని, పైగా కె. సి. కెనాలు వెడల్పుచేసే ప్రయత్నం జరిగి అది చెడిపోయిందని, కృష్ణా ఆనకట్ట గండ్లుపడడం అనుభవాన్నిబట్టి కె. సి. కెనాలు సుంకేసులవద్ద మూడడుగులకంటే హెచ్చు డాము నిలువకేకూడదనిచెప్పారు. (ఈ సందర్భంలో కృష్ణా పెన్నారు అరవలకు లాభిస్తుందనే ఆక్షేపణ సందర్భంలో, గోపాలరెడ్డిగారు జనాంతికంగా కృష్ణా పెన్నారు నీరు ఆంధ్రులకు 86 పాళ్లని, అరవలకు 14 పాళ్లని సూచించారు.)

పెన్న 1905 లో ఇంజనీరు మెకాంజీ తుంగభద్రనీరు అయిదు జిల్లాలకు పారుదల సౌకర్యం కల్గిస్తే 8 లక్షల ఎకరాలు సాగవుతుందని అభిప్రాయపడ్డాడని, యిప్పుడు ఖోస్లాకమిటీ సూచన ప్రకారం తుంగభద్రనీరు అనంతపురం మండలానికి కొద్దిపాటిగా మాత్రమే లాభిస్తుందని మెకంజీ, అభిప్రాయం ప్రకారం క్షామప్రాంతమైన అనంతపూరుకు ఎక్కువ యివ్వవలసి వుంటుందని నొక్కిచెప్పారు.

సోమశిల ఆనకట్ట ప్రస్తావనవచ్చి, దీనివల్ల కడపజిల్లాలో 100 గ్రామాలదాకా మునిగిపోతవని, కమ్యూనిస్టులు తమపై పల్లెలలో ఒకవిధంగా శాసనసభలో మరోవిధంగా దుష్ప్రచారాలు చేస్తున్నారని, సోమశిల ఆనకట్ట కర్నూలు పట్టంలో కట్టే రెండుల తన మంత్రిత్వకాలంలో

## వర్షం

21 తేదీ రాత్రింతంలో వెంకటగిరి, రాపూరు, ఆత్మకూరు, తాలూకాలలోను, నెల్లూరు తాలూకాలో కండ్లేటిపాళ్యంవద్ద, రెండు, మూడు, అంగుళాల వర్షాలు కురిసినవి.

హైదాబురవు ఏరు, కండ్లేరు ప్రవహించినవి. కడపజిల్లా వర్షాలవల్లగూడా పెన్నకు కొద్దిపాటి నీరువచ్చినది.

గూడా ఎక్కువ కష్టంవుండదని, ఆనష్టపరిహారం ప్రభుత్వం యిస్తుందని, దానివల్ల ఎక్కువ ప్రజలు లాభపడేటట్లైతే, కొందరు కొద్దిపాటి నష్టానికి సిద్ధంగావలసివుంటుందని తన అభిప్రాయమని, ఈ విషయంలో తాను శ్రద్ధవహించగలనని రంగారెడ్డిగారు చెప్పారు. ఈ విషయములో తనపై కమ్యూనిస్టులుచేసే వ్యతిరేక ప్రచారాన్ని ప్రజలుగ్రహించాలన్నారు.

కొండయ్యగారు చెప్పిన నీటిపారుదల విషయాలు పరిశీలనకువచ్చి, ప్రస్తుతం ప్రభుత్వానికి ఆదాయంకంటే ఖర్చులు ఎక్కువని, పూర్వంమాదిరి చిన్నచిన్నవి తడి మరమ్మత్తులు రైతులు చేసుకోవాలని, ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంలో ఏవి చేయవలయునన్నా అంతా అనుమానంగ్రింద ఏర్పడ్డదనే భయం ప్రభుత్వానికున్నదని, కావున ఆంధ్రరాష్ట్రం ఏర్పడేవరకు ఏకార్యాలు సాగవని చెప్పారు.

దశరథరామయ్యగారు వందనసమర్పణలో కృష్ణా పెన్నారు విషయంలో భేదాభిప్రాయాలున్నా, సిద్ధేశ్వరం, సోమశిల ఆనకట్టల విషయంలో తాను సుముఖుడనని. అవి తక్షణం కట్టవలసినవని చెప్తూ ముగించారు.

రాత్రి భోజనానంతరం అందరూ కార్లలో నెల్లూరుకు వచ్చారు. ఈ సభా భోజన ఏర్పాట్లు చేసిన చల్లా రామకృష్ణారెడ్డి, పద్మనాభయ్య గార్లకు అందరూ కృతజ్ఞత తెల్పారు.

రంగారెడ్డిగారు 23 రాత్రి నెల్లూరులో వుండి 24 మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ వెళ్ళుతున్నారు.

—మా. ప్ర. ని.

## Tenders

Sealed tenders are invited by the undersigned for the supply of the following supplies till 10 A.M on 29-4-53.

| Supplies to be made | Depsett |
| --- | --- |
| 1. Drugs required for the Ay. Dispensary for 1953-54 | Rs 25/- |
| 2. Cement light posts of size (9 ft height) | 10/- |
| 3. Petromax lights posts (Iron) 18 ft height) | 20/- |
| 4. Flexible wire rope for hanging petromax lights. | 5/- |

—V. Venkataramaiah
Executive - officer
Allur Panchayat office

## నెల్లూరులో
## యిల్లు అమ్మబడును

నెల్లూరులో రైలుకట్టకు తూర్పు వెంకట్రామాపురంలో కొత్తగా కట్టినయిల్లు మిద్దెకట్టుబడి 18 అంకణములు, పందులో టంక్ తమపెద్ద 7 అంకణములు, చుట్టూ ప్రహరి గోడలున్నూ, మంచినీళ్ళున్ను, మంచి గాలి. అన్ని సౌకర్యములు కలిగియున్నది.

—తూపిలి లచ్చారెడ్డి.
వెంకటరామాపురం - నెల్లూరు.

# సోమశిల అనకట్ట తగ్గుమట్టంలో కట్టిన కడపజిల్లాకు ఎక్కువ నష్టం వుండదు —సోమశిలలో మంత్రి రంగారెడ్డి

మంత్రి రంగారెడ్డిగారు 22 తేది రాత్రి నెల్లూరు విచ్చేశారు. 23 వుదయం శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారింటివద్ద కాఫీ తీసుకొని సోమశిలకు బయలుదేరారు.

మధ్యలో ఆత్మకూరుతాలూకా చేజర్ల పల్లె వారిచ్చిన మెమోరాండం స్వీకరించి ప్రస్తుత ఆంధ్రరాష్ట్రావతరణ సందర్భంలో ఏపని చేయడానికి సాధ్యంగాదని, ఏపని చేయబోయినా పక్షపాతంతో చేస్తున్నారనే నిందలు వస్తున్నాయని, అదీగాక డబ్బులేదని, ఒకవేళ అప్పిచ్చినా ప్రస్తుత పరిస్థితులలో సాధ్యంకాదని, ఆంధ్రరాష్ట్రం వచ్చిన తర్వాతనే యివన్నీ ఆలోచించడానికి వీలుంటుందని చెప్పారు.

అసలు వాళ్ల విజ్ఞప్తి ఏమిటంటే నదిలో కట్టుకొమ్మకట్టి చేజర్ల కంభంపాడు గ్రామాలకు ఏట్లోనుంచి కాలువద్వారా నీరు తీసుకొని, ఆ కాలువ కొంతదూరం వచ్చినతర్వాత రెండు గ్రామాలకు పాత దామాషా పాదుదల ప్రకారం పంచుకొనేవారని, చేజర్లకు నీరు చాలక యీటీవల 70 వేలు ఖర్చుపెట్టి యీ కాలువనుండే ప్రత్యేకంగా ఒక కాలువ త్రవ్వించి యున్నారని, కాని ఆ కాలువద్వారా నీరు పారడం లేదని, కాబట్టి ఏట్లోనుంచే నేరుగా ప్రత్యేకముగా కాలువ త్రవ్వమని వారి విజ్ఞప్తి.

ఇదంతా మంత్రిగారితో చెప్పేటప్పటికి ఆ పార్టీ నాయకుడు తరువాతి నారాయణరెడ్డిగారికెదురు పక్షాన్ని టిక్కెట్టుమీద కేసం తిరగడానికి వెళ్ళారు. నారాయణరెడ్డి పార్టీవారున్నా రాఘవరెడ్డిపార్టీవారున్నా, ఏట్లోనుండి ప్రత్యేకంగా యిరువురూ చేయబోట్లనుండి కాలువ త్రవ్వితే మంచిదనికోరారు. మంత్రిగారు సైవిధంగా సమాధానంచెప్పి 10-30 గంటలకు బయలుదేరి నాగులవెల్లటూరుకు వచ్చారు.

## నాగులవెల్లటూరు

నాగులవెల్లటూరుప్రాంతం నాయకుడు కరణం పద్మనాయుడుగారు తన యింట్లో విన్నరు ఏర్పాటుచేశారు. మంత్రిగారితో కూడా గోపాలరెడ్డి, పంగల్లు కోదండరామరెడ్డి, జిల్లాబోర్డు ప్రెసిడెంటు వెంచురామానాయుడు, వైస్ ప్రెసిడెంటు శ్రీనివాసులురెడ్డి, బెట్టిపాటి రామిరెడ్డి, బేగా రామిరెడ్డి, మరికొందరు విచ్చేశారు.

ఇక్కడ విన్నరు చక్కగా, దివ్యంగా, అమోఘంగావుంది, హ్యాగరమిచ్చింది. ఇక్కడా బుఖారీ పాటం ప్రత్యక్షమైంది.

ఇక్కడనుండి ఒకమైలుదూరంలోవుంటే, పద్మనాయుడుతాలూకు లిఫ్టు పాటిచెరువు తనిఖీకి మంత్రిగారు వెళ్ళివచ్చారు. ఆచెరువుకు 25 వేలరూపాయల మట్టి పని జరిగివుందని, కట్టతోకట్టు రివిట్మెంటుకట్టకుంటే మట్టి కరిగిపోయి చేసినపని వృధా అవుతుందని విజ్ఞప్తి చేశారు.

## సోమశిల

సాయంత్రం 4 గంటలకు ఫలహారానంతరం 14 మైళ్ళదూరానవుండే సోమశిలకు బయలుదేరినవి కార్లన్నీ! సోమశిలవద్ద పెన్నానది దక్షిణాభిముఖమైనదిగి పడవలో ఉత్తరంఒడ్డుజేరి కారులో సోమశిలగ్రామానికి పడమర, దేవాలయానికి ప్రక్కన, రెండు కొండలమధ్య, కృష్ణాపెన్నారులో సూచించిన సోమశిల అనకట్ట ప్రదేశాన్ని పరిశీలించారు. ఇంజనీర్లు సమక్షంలోవుండి, అన్నివివరాలూ వ్యక్తపరచారు.

అక్కడనుండి తిరుగుదారులోనే మంత్రి రంగారెడ్డి, గోపాలరెడ్డి ప్రభృతులు వుత్తరపుఒడ్డున కడపజిల్లాకు వేసివుండేరోడ్డు పరిసరప్రాంతాలు కొంతదూరంపోయి చూచివచ్చిరి.

ఇక్కడ కృష్ణాపెన్నారు ప్రణాళికలో సూచించిన అనకట్ట 900 అడుగుల నిడివి, 190 అడుగులయెత్తు కలిగియుంటుంది. ఆప్రదేశం సుందరమయంగావుంది, ఏనాటికైనా ఆ అనకట్టనిర్మాణం అవసరాన్ని చాటుతూవుంటుంది. ఆ ప్రదేశంలో 1905 సం||లో యింజనీర్లు పెంకటి హయాములో పరిశీలించిన వునాది కూడా కనిపిస్తూవున్నది.

### కుల్లూరు టీ పార్టీ

సోమశిలవద్ద కుల్లూరుగ్రామస్థులు తమ నాయకుడు లక్కాకుల చెంచయ్యద్వారా ఒక చక్కని టీపార్టీ ఏర్పాటుచేశారు.

ఎన్నోరోజులుగా పెన్నకు సమీపంలో వున్న కుల్లూరు వాస్తవ్యులు ఏట్లోనుంచి పంపింగుద్వారా తమకు పాదుదల యిప్పించమని, ఖర్చులు తాము భరిస్తామని చాలాకాలంగా చెప్పుతుంటున్నారు. దీనివలన ప్రభుత్వానికికూడా నష్టంలేదు.

### కలువాయి సభ

సోమశిలనుండి బయలుదేరి రాత్రి 7 గంటలకు కలువాయి విచ్చేశారు. శ్రీ గోపాలరెడ్డి గారి అధ్యక్షతక్రింద సభజరిగింది. చాలమంది ప్రజలు హాజరయ్యారు.

గోపాలరెడ్డిగారు సోమశిలప్రాజెక్టు ప్రాముఖ్యాన్నిగూర్చి, అవసరాన్నిగూర్చి, ప్రభుత్వానికున్న నేటి ఆర్థికపరిస్థితులగూర్చి చక్కగా ముచ్చటించారు.

తర్వాత నెల్లూరు మండలరైతుల పక్షమున పంగల్లు కోదండరామిరెడ్డిగారు ఒక విజ్ఞప్తి సమర్పించి, సిద్దేశ్వరం అనకట్ట, సోమశిల రిజర్వాయరు మున్నగు విషయములగూర్చి వివరించారు.

తర్వాత ఆత్మకూరు శాసనసభ్యుడు జి. సి.

● కొరకు 6 వ పేజీలో

**సోమశిల ప్రాజెక్టు రైతుల సభ**

17-5-53 సా|| 3 గం||లకు నెల్లూరు కో-ఆపరేటివ్ బ్యాంకి మిద్దెమీదజరుగును.

—మహాసభ ఏర్పాట్లు

—కమిటీని ఎన్నుకొనుట

పై ప్రాజెక్టుతో రైతు ముఖ్యులెల్లరు రావలెను.

—పంగల్లు కోదండరామిరెడ్డి,

—ఏ. సి. సుబ్బారెడ్డి,

—దండిమూడి దశరథరామయ్య.

# నెల్లూరు ముచ్చట్లు

• విమర్శకుడు •

### అష్టావధానం

శ్రీ కొప్పరపు సీతారామ ప్రసాదుగారు 19 తేది అష్టావధానమొనర్చి పండిత పామరులకు కవితారుచిని, భాషాభిమానాన్ని కలిగించిరి. సారస్వతప్రియులు, నిత్యాతిథిసంతర్పణ పరులు నగు శ్రీ రామలూరు శివరామయ్యగారిచే రు 116 లతో సత్కరింపబడినది.

• • •

### ఎలెక్షన్ కేసులు

నెల్లూరు మున్సిపల్ ఎన్నికల కేసులు ముంగమూరు ఆదిశేషారెడ్డి, యస్. కె. వేలుగారలు పెట్టిన కేసులు ఎలెక్షన్ కమీషనర్ శ్రీ మోహనరావు సబ్ జడ్జిగారు రుజువుకాలేదని కొట్టివేశారు.

• • •

### 'కందిచేలో కట్టు పోగొట్టుకొని'

కమ్యూనిస్టు దోస్తులలో పోలీసు భయం పడుతున్నదని ఒక సోషలిస్టు ప్రాజెక్టు బాధితుడంటాడు.

"కందిచేలో కట్టు పోగొట్టుకొని
పత్తిచట్టిలో వెతికితే ఏంలాభం?"

కమ్యూనిస్టు శాసనసభ్యులను ఎన్నుకొన్న ఏరియాల్లో పోలీసులు ఎన్నిగుండెల్తో వారిమీద చెయి వేసుకుంటారు?

ఐతే ఆప్రాంతాల్లో వేసే పోలీసులను మగతనముండేవాళ్లను గుండెకాయ పట్టిమాడి వేయడం బాగుంటుంది!

• • •

### టీపార్టీ

ఆయుస్సువీక్స్ కరజాన్ని కోశ స్వామ్య యుండియూ యుద్ధముఖారెడ్డి పాలించి శ్రీ టరి వై. బి. రెడ్డి యొక్కన గర్దైకొక్కన శ్రీ పాకలాటి సూర్యనారాయణగారి ఆగమన సందర్భంలో రుచిగల టీపార్టీ జరిగింది 19 తేది సా.

• • •

### రెడ్డిగాని, రెడ్డి

పుత్యాగానిపువ్వు, మసుగులువ్వు; కందగానికందు, విభూతికందు; రెడ్డిగానిరెడ్డి అంటే పేరయ్యరెడ్డి.

ఏ. ఆంజనేయులురెడ్డిగారిని 12 వ ఫస్టుక్లాసు బెంచిమేజిస్ట్రేటుగా నిర్ణయించినారట.

చట్టప్రకారం ప్రజాసేవనే న్యాయారాధనగా భావించి చేయమని గర్వితంగా కోరుతూ రెడ్డిగారిని అభినందిస్తూ, యికమీదట యీ కోర్కె మానమని ప్రార్థిస్తున్నాము.

ధ్వని:- కమ్మ రాటంకొండ నరసింహారెడ్డి, వైశ్య చుండూరు వెంకటరెడ్డి, బ్రాహ్మణ అవనరాల వెంకటరెడ్డిగార్ల వలెనే, యర్రగొల్ల ఎ. ఆంజనేయులురెడ్డి అనేది పేరుగాని, కుల సూచన కాదని భావము.

• • •

### కొత్త కమిటి

కావూరు కాలేజి పాత కమిటి మూడేండ్ల లిమిటేషను అయిందిగనుక కొత్త కమిటీనైనా వేయమనియందుకు మన శాసనసభ్యుడు దశరథరామయ్యగారికి కోపంవచ్చింది.

అంటే పాతసభ్యులలో ఒకరొకరికి వ్యక్తిద్వేషాలవల్ల పనిసాగకపోతేమాని కొత్త కమిటీ సూచనచేశాం -

అసలా అవసరమైతే ఒకరిద్దరిని తొలగించమని అంతరార్థం.

మమ్మల్నే క్లుప్తంగా చెప్పమంటే శ్రీ రామిరెడ్డిగారు కావలి కాలేజి కమిటీ ప్రెసిడెంటుగాకూడావున్నారు గనుక యీ కమిటీ ప్రెసిడెంటుగా చేయమంటేచేశాము. ప్రెసిడెంటుగా వుంటేనే జాగ్రత వహిస్తాడని, లేకుంటే యివ్వడని శ్రీ రామిరెడ్డిగారి విషయములో అనుకోవడం పొరపాటు.

యిక్కడిలమంటే ఆయన ఎట్లాగైనా యిస్తారు.

ఎట్లయినా కార్యసాధనమార్గం చూడమనే మా ప్రార్థన.

• • •

### బాలికను చెఱచనెంచిన దుండగులు

20 తేది సా: 7½ గంటలకు పరోటిని ఆశ 12 సం. హిందూ బాలికను కొందరు దుండగులు బలాత్కరించి ఎత్తుకపోతుండగా ఆ అమ్మాయి కేకలు విని, చుట్టుపట్లవారు రక్షించారు. ఈ సందర్భంలో కామాటిపేట హిందూయువకుడు దుబ్బూరు వెంకటసుబ్బయ్యను అరెస్టుచేశారు.

మరునాడు సా. ఆ అమ్మాయి, ఆమె సోదరుడు సుబ్బారావు త్రంకరోడ్డుకు వచ్చి పోటోతీసుకొని ఆ అమ్మాయిని రిక్షాలో పంపి, సోదరుడు యొకరితోమాట్లాడుతుండగా పోతున్న ఆ అమ్మాయిని అడ్డగించి వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి, ఆ అమ్మాయి వున్న రిక్షాయెక్కి ఆమెను అరవకుండా నోరునొక్కి తక్కిన దుండగులతో ఆ రిక్షాను మసీదు దారునేటు ప్రక్కకు పోనిచ్చారు. పద్మాలాడ్జి ప్రక్కకుపోయేటప్పటికి ఆ అమ్మాయి కొట్లతో అరచింది. చుట్టుప్రక్కలవారు గుమ్మిగూడేటప్పటికి రిక్షాలో పట్టుకొనివున్న వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి తప్ప అందరు పరారైనారు. రిక్షాతో అమ్మాయినికూడా వహాబుపేట పోలీసుస్టేషనుకు చేర్చారు. వెంకటసుబ్బయ్యను అరెస్టుచేసి కేసుదర్యాప్తులో వున్నారు.

ఏంపోలీసుగారూ! 4 పోలీసు స్టేషనులు, పై అధికారులు, కావలసినంత రిజర్వుదళంవున్న నెల్లూరు పట్టణంలో యీలాంటి గూండాగాళ్లు జరుగుతున్నయంటే తలవంచుకోవలసి వస్తున్నది.

ఆ వార్డుకో, మహబూబ్ కో పిలిపించం దయచేసి అభిప్రాయమెంటండి?

• • •

### కాళ్లు విరిగాయి

విశాఖయరు ఎదురుగుండా స్పిరిట్ అమ్ముతుండేవాడే సుప్రసిద్ధ, యం. రామకృష్ణయ్యగారు, 19 తేది రాత్రి లారీలో ఏమోసామాను వేసుకొని మద్రాసుకు పోతుండగా మద్రాసుకు యివతల 16 వ మైల్లో కావలి తరువాత లారీ ముందుసీట్లో పడుకొని కాళ్ళు బెంచిపలక పెట్టుకొని నిద్రించుచుండగా, యెదుట వస్తున్న లారీ డాష్ గొట్టి రెండుకాళ్లు విరిచేసింది. దారిన వస్తుండిన పెన్నాఫలిత్రి యింజనీయర్ అతన్ని తనకారులో తీసుకపోయి మద్రాసు జనరల్ ఆసుపత్రిలోచేర్చి బంధువులు వచ్చినదాకా వుండి, అప్పగించివచ్చినాడట.

పరోపకారమంటే ఏమిటో యీ యింజనీయరును చూచి నేర్చుకోండి, అత్రిముఖాల కృత్తి ఏలాపరిణమిస్తుందో రామకృష్ణయ్యను చూచి నేర్చుకోండి!

• • •

● తరువాయి 9 వ పేజీలో

**ప్రభాతప్రెస్-నెల్లూరు**

పుస్తకములు అన్ని రకముల అచ్చుపనులు అందముగా చేయబడును.





**డోంగ్రే గారి బాలామృతము**

బలహీనమైన బిడ్డలకు పుష్టియును బలమును ఆరోగ్యము నిచ్చును.



**పక్షవాతమునకు**

PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మామందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తి చేస్తుంది దిగులుపడవలదు. వారంమందు రు 7 లు.
బొమ్మా జితేంద్రి
(బొమ్మా శేషయ్య కుమారులు) నెల్లూరు.



**కుష్టు — బొల్లి**

వగైరా మేహమచ్చలు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స
క్యాటలాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]
"ధర్మశాస్త్రవైద్యమాల"
గోపాలపురం : : కొవ్వూరు తాలూకా.



**సిద్ధమకరధ్వజం**

శీఘ్రస్ఖలనం ఆపి, శాశ్వత నరములు, గుంజాట పోగొట్టి మంచి ధాతుపుష్టి బలం కల్గించుటకు 10 రోజుల మందు ఖరీదు రు 11—4—0—డాక్టర్ రత్నంసన్సు మెడికల్ హాల్ - మలకపేట బిల్డింగ్సు, హైదరాబాదు.
కావలసినవారు వైకం ముందుగా పంపవలెను



**గనోక్వెల్**

అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరంఫార్మశీరాజమండ్రి.


పంచాయితీ ఎన్నికలు: 5వ పేజీకొరవ

# కమ్యూనిస్టుల శృంగభంగం

యుడి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ శ్రీపిసుపాటి వెంకటసుబ్బయ్యగారి వర్ధిల్లుతున్నారు. పాత ప్రెసిడెంటుకు పోటీచేయాలనే వుద్దేశ్యముండి విరమించుకున్నారు. సభ్యులలో నలుగురు పోటీలేకుండా ఎన్నికయ్యారు. రెండు స్థానాలకు మాత్రం ఎన్నిక జరిగింది.

—గంధం వెంకటాద్రినాయుడు

• • •

## ముంగమూరు

10 తేది పంచాయితీబోర్డు ఎన్నికలు ప్రశాంతంగా, పోటీలేకుండా జరిగి, చుట్టుపట్టు గ్రామాలకు మార్గదర్శకమైంది. అధ్యక్షులుగా యిందుకూరు రామచంద్రారెడ్డి, సభ్యులుగా వక్కా వెంకయ్య (హరిజన్), రాయి ఆదిశేషయ్య, పులిగిండ్ల వెంకటసుబ్బయ్య, షరాబ్ అల్లీఖాన్, రాయి వెంకయ్య, సిద్దారెడ్డి వెంకారెడ్డిగారలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

గత కొద్దికాలం గ్రామస్తులలోని విభేదాల వల్ల కాంగ్రెసుకు వ్యతిరేకం జరిగినా, అదంతా తమబలమని ప్రచారం చేసుకున్నారు కొమ్రేడులు. కాని యీ పంచాయితీ ఎన్నికలో పోటీకూడా సాహసించలేని స్థితిలో పడిపోయారు. చివర నిముషంలో వచ్చి మాకు ఒక్క స్థానమైనా యివ్వండని ప్రాధేయపడ్డారు గాని, పోటీచేసి గెల్చుకోండి అని చెప్పేసరికి చల్లగా తప్పుకున్నారు. ముంగమూరంతా తమదేనని బాకా బజాయించిన కమ్యూనిస్టులకు యీ ఎన్నికలు మంచి గుణపాఠాన్ని నేర్పాయి.

—గ్రామస్తుడు,

• • •

## కరటంపాడు

14 తేది జరిగిన ఎన్నికలో అధ్యక్షుడు, సభ్యులు అందరూ కాంగ్రెస్ అభిమానులే ఎన్నికయ్యారు. అధ్యక్షులు: శ్రీ గుంటూరు కన్నయ్య నాయుడు గారు. సభ్యులు:- గతిపర్తి రంగయ్య నాయుడు, గార్లపాటి వెంకట్రామానాయుడు, షరాబ్ అబ్దుల్లాఖాన్, దావా నరసయ్య, గాడిలె రామయ్య.

—పొతయ్య నాయుడు

---

## అల్లూరు పంచాయితీ

( 5 వ పేజీకొరవ )

వచ్చి రాజకీయరంగంలో ప్రవేశిస్తే కుటుంబ గౌరవమునకు హానికరమని, మానవమర్యాదలు మంటకలసిపోతాయని, సంసార రథము సాగించే స్త్రీ సంఘం రథసారథ్యము వహించలేదని, స్త్రీ పిల్లలను కనే యంత్రముగాని బాహ్య ప్రపంచ సంఘటనలలో పాల్గొనకూడదని, స్త్రీ గడపదాటి బయట ప్రపంచముతోటి సంబంధంవుంచుకోకూడదని అనేక నీచప్రచారాలుచేసారు. ఈ సమయంలో, 20 వ శతాబ్దములో యిటువంటి మూఢభావాలు, నాస్తిక సిద్ధాంతాలు కలిగిన పెద్ద మనుష్యులు వున్నారంటే శోచనీయం. చదువుకొన్న వ్యక్తులు బి. ఏ., యం. ఏ. డిగ్రీలు పొందిన యువకులు స్త్రీస్వాతంత్ర్యానికి నడుము కట్టవలసిన పెద్ద మనుష్యులు వీరందరూ చేరి యీనాడు మా గ్రామములో తొలిసారిగా ముందుకు వచ్చిన స్త్రీరత్నాన్ని కొద్దిపాటి ఓట్లతేడాతో ఓడించి స్త్రీజాతి ఉద్ధరణకు పాటుపడిన అమరజీవులను అగౌరవపరచారంటే తిరస్కృతరగుల్పి మానవలోక మర్యాద మరచి స్త్రీజాతికి మరువరాని విషాదసంఘటన సృష్టించారు. నేడు మన భరతభూమిలో అనేకమంది కవులుగా, రాజకీయవేత్తలుగా, ఉద్యోగులుగా వివిధ రంగాలలో ప్రవేశించి స్త్రీజాతికి మార్గదర్శకులైనారు.

కస్తూరిభాయి, సరోజినీదేవి, విజయలక్ష్మి పండిట్, అమృతకౌర్, దుర్గాబాయి మొన్నగు వీరనారీమతల్లులు మనదేశంలోపుట్టి మన దేశగౌరవం నాదనాదుల దాటినవిషయం మీకందరకు విదితమే. భారత భాగవత గ్రంథాలు తిరగవేస్తే పూర్వపుస్త్రీజాతి ఔన్నత్యం మీకే తెలుస్తుంది. విదేశాలలో యీనాడు స్త్రీలు పురుషులతోపాటు సమానహక్కులు కలిగి అన్నిరంగములలో పాల్గొనుచున్నారన్న విషయం మనము ప్రతినిత్యము పత్రికలద్వారా వినుచుచేవున్నాము. కాబట్టి యికమీదటయినా యీ అజ్ఞానాన్ని స్త్రీగాని పురుషుడుగాని తెలివిగలవారైతే యిరువురు సమానులనే ధర్మసూత్రము మరువకండి. వదవుల వ్యామోహముచేత మానవత్వమును తిరస్కరించుకొనిసురాజా మనుష్యులు పశుప్రవృత్తిని మెలిగారంటే అది యెంత మర్యాదకులోపమో ఆలోచించండి. ఒక్కస్త్రీని ఓడించడానికి కొన్ని వేలురూప్యలు పెట్టి నీచప్రచారాలు చేసి పూరంతా ఒక్కటై ఓటువిలువ తెలియని అమాయకులకు ఆశలు చూపి ఒకపురుషుని గెలిపించారంటే యెంత అవఖ్యాతితో మూర్ఖబుద్ధితో ఆలోచించండి. ఇకమీదటయినా స్త్రీజాతిని చులకనగా చూడక నిర్మలమైనమనస్సుతో అందరూ సమానమనే ధర్మసూత్రమును మరువకండి. ఎందరి స్త్రీలబిడికన్నీటిధారలతో మీపదవిని నిర్మించుకున్నారో? ఎందరు పవిత్రస్త్రీలు విషాద సముద్రతరంగములలో మునిగి ఆవేదనతో కుములుతున్నారో? గమనించండి. జ్ఞానవిజ్ఞానములు ప్రధానముగాని, ఆడమగ విభేదము గాదు అని భావించండి. చేసిన తప్పుకు పశ్చాత్తాపము పాపహరణమని మన ధర్మశాస్త్రాలు చేయు వేలనాటికలతో ఘోషిస్తూ వున్నవి. కావున యిప్పటికైనా మంచినడవడిక నేర్చుకొనవలసినదిగా నాప్రార్థన. నేను యెక్కువ విద్యావంతురాలను కాను. తప్పు ఒప్పులను మన్నించమని నా కోరిక. యేదో వ్రాశానని అనుకోకండి. నాలోనివున్నతకాన్ని యేవిధము చేతకూడ ఆపలేక, మా అల్లూరు పంచాయితీ బోర్డు ఎన్నికల అక్రమవిధానాన్ని యీఆవేదన ద్వారా వైట ప్రకటనానికి యెరుకపరచాను."

— ఒక సోదరీమణి.

---

## బుచ్చి పంచాయితి

[5 వ పేజీకొరవ]

యెయుంటిన "అవులావుల పోట్లాటలో లేగల కాళ్ళు విరిగినట్లగు"నని నేను దొడ్లవారి నైతికసహాయమును మాత్రమే కోరితిని. గ్రామ జీవితమునకు కక్షలు అపకారము జరుగునని అద్యంతములా ఆ దృష్టితోనే కక్షలనిరసించి ప్రచారము సాగించితిని. కావున యీ ఎలక్షను కథ రెండు పాత పార్టీలకు సంబంధము లేదు. నా వైఖరి నా ప్రవర్తన నా ప్రచారము వలన, నేను యే పక్షమునకు సంబంధించని వ్యక్తినని స్థానిక ప్రజలకు నిరూపించగలిగితిని.

నేను ప్రజలకు, ప్రజాభిప్రాయమునకు, గ్రామాభ్యున్నతి దృష్ట్యా వ్యతిరేకించి వ్యాక్షమునకు ఒడిగట్టను అన్న ఖచ్చితమైన హామీ సాధారణముగా చేసుకొని నా అభ్యర్థిత్వాన్ని కమ్యూనిస్టు సోదరులు బలపరచిరి.

కాశీపాశెం ఒక బూతుకడ్డ మాత్రమే నేను కూడా బలరామిరెడ్డి, దొడ్ల లక్ష్మీనరసారెడ్డి గారలు కూర్చుని పరిశీలించుచుంటిలేగాని వారు రంగములోదిగి పనిచేయలేదు. అక్కడ విషయ పరిస్థితులెట్లున్నది నేనెరుగను. భయముతో పెద్ద మనుష్యులున్న కుంచినని దొడ్ల లక్ష్మీనరసారెడ్డిగారి సహాయము కోరితిని. అంతమాత్రమే కాని ఆ యిద్దరువ్యక్తుల పరస్పర బలాబలాల పరీక్ష ప్రసక్తిలేదు. ఆ బూతులో వేమవరపు గోపాలకృష్ణారెడ్డిగారికి 265 ఓట్లు నాకు 197 ఓట్లుమాత్రం వచ్చినవి. ఎదటి పక్షమువారి నానా ప్రయత్నములవలన ఆ విధంగా జరిగిందేగాని ఆ యిద్దరు పెద్దమనుష్యుల పరస్పర బలాల దృష్ట్యా కాదు. హరిజనులు ఏక్కువమంది నాకున్నా కొద్దిమంది గోపాలకృష్ణారెడ్డిగారికిన్ని ఓట్లిచ్చినారే గాని, గోపాలకృష్ణారెడ్డిగారికి పూర్తిగా యివ్వలేదనుట పర్యదూరము.

కమ్యూనిస్టులు, దొడ్లవారు చేరులు కలిపినారనుట అసత్యము వారివారి అభిప్రాయముల రీత్యా ప్రత్యేక ప్రత్యేకముగా ఒకవ్యక్తిని బలపరచినారేగాని, అన్యముగాదు. ఇంకా గోపాలకృష్ణారెడ్డి పక్షమువారే కమ్యూనిస్టుల సాయము పొందుటకు, లేదా తటస్థ వైఖరినైనా అవలంబించమని కోరుటకు ప్రయత్నించి విఫలులైనారుకూడ.

ఆ ప్రకటనలోని పత్యదూర విషయముల వలన కక్షలు సాధించుట గ్రామజీవితమును కలుషము చేయుట ఏర్పడునుగాన అట్టివాటికలకు అవకాశమివ్వక అందరూ కలసి గ్రామాభ్యుదయమునకు సర్వవిధముల సహృదయముతో కృషిచేయుటకు అవకాశము కలుగచేయవలసినదిగా అందరినీ కోరుచున్నాను. మంచి కార్యములకు కోరకనే నాయొక్క, నావారి సహాయము లభించగలదని హృదయపూర్వకముగా హామీ యిస్తున్నాను.

—ఆవుల శేషారెడ్డి

• • •

## పై విమర్శకు సమాధానం

ఆవుల శేషారెడ్డిగారి జవాబు చూచాను. నేను నిష్పక్షపాతబుద్ధితో వ్రాయవలెననే ఉద్దేశంతో వ్రాసినదేగాని అన్యం కాదు. ఎలెక్షనయిపోయినతర్వాత అందరు సమైక్యంగావుండి గ్రామ పరిపాలన చక్కగా జరగవలెననే నాకాంక్ష. అయితే శేషారెడ్డిగారి జవాబులో కొన్ని అసత్యవిషయాలున్నందున సమాధానం చెప్పవలసివచ్చినది.

ఓట్ల విషయంలో 873 ఓట్ల తేడాతో ఓడిపోలేదు 355 ఓట్ల తేడాతోనే ఓడిపోయా నంటాడు. నేను వ్రాసినదానికంటే 18 ఓట్లు తక్కువ తేడాతో ఓడినట్లర్థము అయితే అగును గాక. అది చిన్న విషయం.

దొడ్లవారి పక్షంతో రాజీ సంప్రతింపులు జరిపినట్లు శేషారెడ్డిగారు ఉదహరించినారు. ఎలెక్షనులో పోటీలేకుండా అందరూ ఐక్యతగా వ్యవహరించాలని ఒక్క దొడ్లవారితోనే కాదు. అన్నిపక్షాలవారితోనూ రాజీ సంప్రతింపులు జరిపిన మాట వాస్తవమే. అది ఐక్యతాదృష్టితో జరిపిందేగాని పార్టీ దృష్టితో జరిపింది కాదు.

దొడ్లవారు తనపక్షంగా ప్రవేశించి హోరాహోరీగా పోరాడలేదని వారి నైతిక సహాయం మాత్రం కోరానని అంటాడు. అది కేవలం అబద్ధము. శేషారెడ్డి తండ్రిలు, తాతలు వెందలు అన్ని తరాలవారు దొడ్లవారికి అనుచరులు. వారి ప్రక్క కారం పోవలసినవారు. కాబట్టి దొడ్లవారు పూర్తిగా తనకు పని చేయలేదనడం హాస్యాస్పదం. శేషారెడ్డి పక్షంలో పోటీచేసిన సభ్యులు దొడ్లవారి మనుష్యులు

(రొవ 10 పేజీలో

# ఎవరిపరిపాలనాసాగని నాగాదేశం!

సహ్యరించలేరు. స్వతంత్రం కావాలనుకుంటే ఇండియాలో నాగాలకు ప్రత్యేకంగా స్వాతంత్ర్యమేమిటి అని ప్రశ్నించలేదు. ఈ మాటలు చైనాను బెదిరించలేదు. ఎదురు తిరగాడు. బర్మాకు ప్రాకాడు. నాగాజాతిని రెచ్చగొట్టాడు.

కోహిమానాటి యిండియా ప్రభుత్వం యొక్క ఏ ఉద్యోగిగాని, సైనికుడుగాని పోలేదు. ఒకవేళ పోయినా తిరిగిరాలేదు. ఈ ప్రాంతానికి ఏ పరిపాలనసాగని ప్రదేశమని (un administered area) అన్న నామకరణం ప్రభుత్వం ఎన్నడో చేసింది!

## ఢిల్లీ అధికారాన్ని అంగీకరించక తప్పదు:

నాగాలు అనేకమంది క్రైస్తవులైనారు. మానవ మాంసాన్ని తినే జాతులలోకి ప్రవేశించినట్టి మిషనరీలు నాగాప్రాంతానికికూడా ఎగబ్రాకి స్నేహితాన్నేర్పరచుకొని, బ్రిటిష్ ప్రభుత్వానికి మడిపెట్టి యిరువురికీ రాయబారులుగా పనిచేస్తుండిన మిషనరీలు నేడు పూర్వకాలంలో పూర్వాలోలేరు. 1947 లో విడిపోయిన హిందూదేశం బ్రిటనుయొక్క అండను కోల్పోయినప్పటినుండి ఆశ యిటీవలివరకు బ్రిటిష్ రాజకీయదురంధరులచేగాక, యిండియాలోని మిషనరీలనుకూడా పూరిస్తూవుండేది.

ఇంతమాత్రంచేత ఎదురు తిరిగిన నాగాలు యిండియా ప్రభుత్వాన్ని ధిక్కరించగలరని అనుకోలేనిలేదు. నాగ దేశంలోకి పోయే దారులు, కంకెనలు కట్టడాలు కాని కొండదారులు, చొచ్చుటకు సాధ్యంగాని కీకారణ్యములు, నవీన యుద్ధపద్ధతులకు అంతఅనువుగా వుండక పోయినప్పటికి, విమాన యుద్ధాలకు ఎంతమాత్రం నిలువజాలవని నాగాలకు తెలియక పోలేదు. మనకు మునుపుండిన బ్రిటిష్‌పాలకులు యీ పద్ధతులను అప్పుడప్పుడు అమలుజరుపక పోలేదు. సైన్యవాదం యిప్పటికీ నాగాలకు ఆకర్షణీయంగానే వున్నది. కాని గర్భదరిద్రంతోనూ, యుగయుగాలనుండి పేరుకొన్న అవిద్యతోనూ, వ్యాధులతోనూ నానాటికి క్షీణించిపోతున్న నాగాప్రజలను కట్టి మాటలు చాలాకాలం సంతృప్తి పరచజాలవు. నాగాలను అవమానపరచి, నిర్బంధించి, వారి వ్యక్తిస్వాతంత్ర్యాన్ని భంగపరచి, వారి ఆచారాలను రద్దుపరచి, వారి సంస్కృతిని పూర్తిగా మార్చివేయవలెనని ప్రభుత్వ ఉద్దేశ్యంగాదు. ఢిల్లీ అధికారాన్ని అంగీకరించి భారతదేశంయొక్క విరోధులతో చేరకుండా వుండడమే యీ ఆదివాసులకు ఆయన గీచిన గిరి. మిషనరీల పలుకుబడికూడా తగ్గుముఖం పట్టింది. ఇండియా మళ్లీ యింగ్లండుకు అంటుకొని వుంటుందనే ఆశ సన్నగిల్లింది. ఇండియా యితరభాగములనుండి, స్వదేశాలకు తరలిపోయిన వందలకొలది మిషనరీలవలెనే, నాగాప్రాంతపు మిషనరీలుకూడా తరలిపోక తప్పదు.

## చైనా పలుకుబడి

ఇక చీనా కమ్యూనిస్టుల పలుకుబడి, స్టాలిన్ మరణానంతరం వీరిపై యిక ఎంతవరకు సాగగలదో చెప్పలేము. కొండంత అండ ఒరిగినపిదప, రష్యాదేశమే రాజీలకు సంసిద్ధపడుతున్నపుడు చీనా ఒంటరిగా అభిమన్యుయుద్ధం సాగిస్తుందనే ఆశ ఎవ్వరికీవుండదు. యిప్పుడిప్పుడు కోలుకుంటున్న బర్మా, మరల తల ఎత్తుతుండే ఫర్మోజా, యుద్ధానికి విజృంభించడానికి సంసిద్ధంగావుండే అమెరికాలను కాలత్రోసి చీనా ఇండియాపై కత్తిగట్టడానికి ప్రయ

రాఘవయ్యగారి వ్యాసం

( 4 వ పేజీకొరవ )

త్నించడం కలలోనివార్త. నేడుగాకున్నా, రేపైనా నాగాలు నెహ్రూమాట వినకతప్పదు.

## నాగానాయకుని అరెస్టు

ఇండియా గవర్నమెంటు నాగాలకు ఎంతో మేలుచేయ తలపెట్టింది. బర్మా ప్రభుత్వంకూడా నాగాప్రాంతాలకు పంచవర్ష ప్రణాళికను అమలుజరుప నిశ్చయించింది. ఇండియా ప్రభుత్వంయొక్క వైమానికదళం, భారతదేశంయొక్క ఈశాన్య సరిహద్దును రెప్పవాల్చకుండా సంరక్షింపడానికి సిద్ధమవుతున్నది. 1950 లో యిండియా సరిహద్దులలో అక్రమంగా ప్రవేశించి, నొక్కగ్రామంలో కొంతమంది తలకాయలను తీసుకొనిపోయిన బర్మాలోకి తీసుకొని పోయిన పోన్యాక్ నాగాలు 15000 రూపాయల పరిహారాన్ని యిండియానాగాలకు, ప్రభుత్వం యొక్క తీర్పుపై చెల్లించారు.

పైలో బర్మాప్రభుత్వంచే అరెస్టు చేయబడ్డారు. బర్మాప్రభుత్వం యిటీవలే అతనిని యిండియా ప్రభుత్వాని కప్పగించింది.

## ఇండియా ప్రభుత్వంతో అస్సాం ఆదివాసులస్నేహం!

నాగాలను చుట్టుకొనియున్న అడవి జాతులన్నీ యిండియా ప్రభుత్వంతో స్నేహితాన్ని సంపాదించుకున్నవి. 30,00,000 ఆదివాసి జన సంఖ్యగల అస్సాం రాష్ట్రంలో నాగాల సంఖ్య 5 లక్షలకు మించదు. వీరిలో ఇండియా ప్రభుత్వానికి లోబడిన నాగాలు సగానికి మించేవున్నారు. నాగాలు పండించే కమలా పండ్లు యిండియాలో అమ్ముకోవలెనంటే యిండియా ప్రభుత్వంయొక్క సహాయం తప్పని సరి. రహదార్లు ఆసలేలేక కాలిదార్లే శరణ్యమైన యీ ప్రాంతాల్లో యిండియా ప్రభుత్వం కొన్ని రస్తాలను నిర్మించుటకు ప్రయత్నించుచున్నది. వారికి విద్య, వైద్య సౌకర్యాలు, వ్యాపార వసతులు కలిగించడానికి నెహ్రూ ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వానికి కోట్లకొలది ధనసహాయంచేయుటకు పంచవర్ష ప్రణాళికలో వసతిని కల్గించింది. లక్ష యాభైవేల జనసంఖ్యగల కోన్యాక్ నాగాలు పైనలో యుద్ధ సంబంధాన్ని తెగత్రెంచుకొన్నట్లు వారి నాయకుడు జోర్హాట్ వాంఘూ యిటీవలనే ప్రకటించాడు. "మేముకూడా భారతీయులమే. అస్సాం తల్లి మమ్మల్నికూడా కన్నది. నేను పడి ఎక్కడకుపోతాం" అని దట్టంగా ముఖం మీద పచ్చబొట్లున్న కోన్యాక్ నాయకుడు చిరునవ్వుతో యీ మాటలన్నాడు. వాంఘూ కోన్యాక్ నాగాల అభివృద్ధి సమితికి కార్యదర్శి. షిల్లాంగుకువచ్చి గవర్నరు దౌలత్‌రాం గారిని, ముఖ్యమంత్రి మేధిని యిటీవలనే కలుసుకొని తన జాతికి సంబంధించిన కష్టనిష్ఠూరాలను వివరిస్తూ నివేదిక సమర్పించారు.

## భారతప్రభుత్వ సహాయాన్ని మరువలేరు!

ఇండియా ఈశాన్య సరిహద్దులోవుండే అడవి జాతుల సంఖ్య 35. వీరిలో ముఖ్యులు ఖాశీలు, కచార్లు, నాగాలు, లూషాయిలు, గ్యారోలు, మిష్మీలు, మిరీలు. ఈప్రాంతాలే ఇటీవలఅస్సాం భూకంపంవల్ల కల్లోలితమై తీరని నష్టాన్ని పొందినవి. గత వంద సంవత్సరాల్లో కనివిని ఎరుగని జననష్టాన్ని పొందినవి. కొండలు గుంటలైనవి, గుంటలు కొండలుగా మారినవి. అట్టి విపత్సమయంలో యిండియా ప్రభుత్వం కోటిరూపాయలను సైగా వెచ్చించి, విమానాలలో ఆహార పదార్థాలను పంపి, పునర్నివసంలో వారిని దరిచేర్చి, నష్టమైన ఆస్తిపాస్తులను ముట్టజెప్పి, క్రొత్తగ్రామాలను నిర్మించి, జీవనోపాయాన్ని కల్గించి, ఎంతో సహాయపడ్డది. ఎందరెన్ని చెప్పినా ఈ సహాయాన్ని అస్సాం నాగాలు సులభంగా మరచిపోరు.

---

# నెల్లూరు ముచ్చట్లు

[ 7వ పేజీ కొరవ ]

## గీతోపన్యాసాలు

శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయములో గత పక్షం రోజులుగా శ్రీ నిత్యానందస్వాముల అధ్యక్షతక్రింద, శ్రీ శంకరానందస్వాముల వారు హిందీలోను, శ్రీ రామకృష్ణబ్రహ్మచారి గారు తెలుగులోను అనువదించుచుండిన భగవద్గీతోపన్యాసములు 16 తేదీతో పూర్తిగాబడెను.

ఆ నాటి కార్యక్రమములో శ్రీ మంగమూరు వెంకటసుబ్బారావుగారు, న్యాయశాస్త్రంలోనేగాక పారమార్థిక - ఆధ్యాత్మిక విషయాలలోకూడా ప్రవేశించగల సబ్‌జడ్జి శ్రీ వరప్రసాదరావుగారు, నారాయణ చరణం, ఇం. పానుమచ్చాశ్త్రి, నైదా సుబ్బరామయ్యగారలుకూడా పాల్గొని గీతార్థాన్ని సూచించియు, దేవాలయాలలో గీతాది ఆధ్యాత్మిక కార్యక్రమాల అవసరాలసూచించియు, యీ దేవాలయ ట్రస్టీలు సాగిస్తున్న కార్యవిధానాన్ని అభినందిస్తున్నా, మేనేజింగు ట్రస్టీ శ్రీనివాసరెడ్డి చూపుతున్న శ్రద్ధాసక్తులను ప్రశంసిస్తూ మాట్లాడిరి. శ్రీనివాసరెడ్డిగారి అభినందనలతో యీ పక్ష కార్యక్రమం ముగిసింది.

ఈ స్వాములు 3 మాసములక్రిందట పురమందిరానకూడా యిదేవిధంగా ఉపన్యాసములు సాగించిరి. అక్కడగాని, యిక్కడగాని యింతవరకు 7 అధ్యాయాలు మాత్రమే పూర్తిచేసిరి. ఇంకా 11 అధ్యాయాలు సాగవలసియున్నవి. తిరుగా అచిరకాలంలోనే కొరవసాగవచ్చునని భావన. ఉపన్యాసకులు సూచించినట్లు అన్ని దేవాలయాల ట్రస్టీలు సంఘటించుకొని అందరు ఏకంగా ఒకచోట యీవిధ కార్యక్రమాలను సాగించి మనన్యాంతిరేక నిరంతరం "జీవవపు టోలమునంబడి పోవుచుసా మహామోహాలకౌనిబద్ధవధముచు వితిపించుకొనంగలేక సంతేహానోంచు" నే హులకు ఆస్తికత్వాన్ని కల్పించి, స్థితప్రజ్ఞతత్వానికి దారిజూపి, మనోశాంతికృషికి తోడ్పడవలెనని కోరుచున్నాము. శ్రీనివాసరెడ్డిగారివలెనే యితర దేవాలయాల ట్రస్టీలుకూడ శ్రద్ధాళువులుగా.

---

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

O. S. 276 of 49. E. P. 307 of 52.

కాదం మరాలక్ష్మమ్మ ... —వాది.

(4) కాదం సుబ్బమ్మతగైరా —ప్రతివాదు.

3. కొప్పరపు నరసింహ్మ అనేవారికి:-

యీ నెంబర్లు జప్తి సెద్యూలుఅస్థిని వేలము కోరి 4-వ ప్రతివాది వేలముకాగితములు దాఖలు చేసినందున నోటీసునిమిత్తం 2-5-1953 తేదికి వాయిదా వేసినారు. మీ ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను.

—వి. కృష్ణారావు - 4-వ ప్రతివాది ప్లీడరు.


రక్తవృద్ధికి

నరముల పటుత్వమునకు




బ్లడ్-టోన్

దివ్యరసాయనము

రక్తమును శుభ్రపరచి బలమును, ధాతుపుష్టిని కలిగించును.

8 ఔన్సుల సీసా రు 3—4—0 లు

మోడర్న్ ఫార్మసి

బెజవాడ

కుష్టు - బొల్లి

సుఖరోగాది చికిత్సానిపుణులు

రెడ్డి & కో., [రిజిష్టర్డు.]

H.O. గోపాలపురం- (కొవ్వూరు గోదావరిజిల్లా)

బ్రాంచి :- కావువీధి—నెల్లూరు

అందాన్ని—ఆనందాన్ని

రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు

నగలవర్తకులు

చిన్నబజారు — నెల్లూరు.

జమీన్‌దారీ రద్దుచట్టం

(శిస్తుతగ్గుదల చట్టంతో కలిపి)

హైకోర్టు అడ్వకేటు: శ్రీ ఆర్. వెంకటసుబ్బారావు గారి వ్యాఖ్యానంతోటి.

వెల: రు 1—0—0. పోస్టేజి వేరు.

కావలెను: జమీన్‌రైతు-నెల్లూరు.

## తులాభారం

10—5—53 రాత్రి
నెల్లూరు పురమందిరాన

కృష్ణ:- కె. రఘురామయ్య
నారదు:- వి. యస్. రాజు
సత్య:- కడప కమాల్
వసంతక:- పంగర
నళిని:- చమికి నారాయణరావు
రుక్మిణి:- జానకి

ప్రవేశరుసుము:-
రు 10, 5, 3, 2, 1

టిక్కెట్లు దొరుకు చోటు } సుందరభవన్ నెల్లూరు పెద్దబజారు,



వంట మొదలు
వడ్డెన వరకు
అందరు నెల్లూరువారే

## గోకుల మహల్

28, దేవరాజు మొదలివీధి,
పి. టి. మద్రాసు.

* * *

ఆరోగ్యానికి
ఆనందానికి
యిక్కడే దిగండి.

మీవాణ్ణి
సోమారెడ్డి సుందరరామిరెడ్డి.


## ప్రకటన

రాపూరు తాలూకా పూటుకూరు గ్రామ కాపురస్థుడు మంచు చెంచయ్యనాయుడు యిందుమూలముగా తెలియజేయునదేమనగా:—

నాకు చెంచమ్మ అను ఒక కుమార్తె కలదు. ఆమెను మా గ్రామంలోనే యిచ్చి యిప్పటికి షుమారు 20 సంవత్సరముల క్రిందట పెండ్లిచేసినాను. నాకు యితర మగసంతానము లేనందువల్లనున్ను నా జీవితకాలంవరకు నన్ను చక్కగా పోషించి కాపాడుతారను నమ్మకముతోనున్ను నాకు వుండబడిన యావదాస్తిని నా తమ్ముడు కుమార్లగు మంచు రమణయ్య, మంచు శితారామయ్య అను యిద్దరికి 27-1-53 తేదీన సెటిల్మెంటు వ్రాయించి రిజిష్టరుచేయించి యిచ్చియున్నాను. యిది యిట్లుండగా నా కుమార్తె చెంచమ్మయున్ను ఆమె అల్లుడగు యింటూరి రామయ్యయున్ను కలిసి నా ఆస్తిని అపహరించి నన్ను పాడుచేయవలెనను దురుద్దేశ్యముతో 19-4-1953 తేదీ రాత్రి నేను తోటలో వరిమోపులకద్ద కావలివుండగా నా కుమార్తె ప్రోత్సాహముతో ఆమె అల్లుడగు యింటూరి రామయ్య 5-6 మంది మనుష్యులను తీసుకొని వచ్చి మంచముమీద పండుకొనివుండిన నన్ను బలవంతముగా అదిమిపెట్టి నా రొండుమడిచేతి బొటనవ్రేలికి కాటుకపంటి వల్లనిపత్రముతో [illegible] బలాత్కారముగా [illegible] నా రొండుమడిచేతి బొటన వ్రేలిముద్రలు రెండుమూడు దఫాలుగా అద్దుకొని వెళ్ళిపోయినారు. నేను యీ విషయమై అప్పుడే సైదాపురం పోలీసుస్టేషనుకు గూడా రిపోర్టు చేసియున్నాను. 27-1-1953 తేదీన నాతమ్ముడు కుమార్లకు వ్రాయించి యిచ్చిన సెటిల్మెంటు పత్రం తప్పు యితర యేవిధమైన వ్రాతలు యేనాటికిగాని నేను యిప్పటికి వ్రాయించి యిచ్చివుండలేదు. యిట్లు నన్ను భయపెట్టి బలాత్కారముగా అద్దుకొన్న నా యెడమచేతి బొటనవ్రేలి ముద్రల ననుసరించి యేవిధమైన యేలాటి ప్రోనోట్లు పీలుపాలు వగైరాలు వ్రాసుకొన్నను అవి ఆలాటివి భంధీగముగా చెల్లనేరవు. ఆలాటివాటికి నేను బద్దుడనుకాను.

—మంచు చెంచయ్యనాయుడు,



## పల్లెటూళ్లు

## కంకణంపాడు చెరువుకాల్వ

### ఎస్టిమేట్లు తయారై రెండేళ్ళయినా ఈనాటికీ మాంజూరు కాకుండుట శోచనీయం

కనిగిరితాలూకాలోని వెంకటగిరి ఎస్టేట్ గ్రామాల పెద్దచెరువులలో కంకణంపాడు చెరువు ఒకటి. దీని ఆయకట్టు 400 ఎకరాలు. పాలేరునుండి దీనికున్న సప్లయికాలువ పూడిపోయి, పాడవడంవల్ల, 400 ఎకరాల మాగాణి బీడుబడిపోయింది.

ఈ దుస్థితినిగూర్చి ప్రభుత్వానికి విన్నవించగా సూపరింటెండింగు ఇంజనీరుగారు పై సప్లయికాల్వను పునరుద్ధరించుటకు 70,000 రూపాయలు కావాలని అంచనావేసి, ప్లానులతోగూడా ప్రభుత్వానికి పంపారు. ఇది జరిగి రెండు సంవత్సరాలైంది, కాని ప్రభుత్వం మాత్రం దాన్ని మంజూరుచేయక, జాప్యం చేస్తూనేవున్నది.

ప్రజలు తీవ్రాందోళనలో వున్నారు. ప్రభుత్వం యీ సంవత్సరమైనా దీనిని మంజూరుచేసి, కలువరి కట్టడంవలసిందిగా కోరుతున్నాను.

—ధూళిపాళ్ల కృష్ణమూర్తి.

* * *

## ఇందుకూరుపేట

భారతీ గ్రంథాలయ సర్వసభ్య సమావేశం 19 తేది శ్రీ రాజా సుబ్బరామయ్యగారి అధ్యక్షత జరిగింది.

ప్రథమంలో, గ్రంథాలయ భవనదాత శ్రీ కంచం పురుషోత్తమరావుగారిని గ్రంథాలయ గౌరవసభ్యులుగా ఎన్నుకున్నారు.

భవన పునర్నిర్మాణమునకై, సమావేశానికి హాజరైన సభ్యులు రూ 320 లు విరాళాలు వాగ్దానంచేశారు.

తర్వాత గ్రంథాలయ నూతన కార్యకర్తానికి రాజా సుబ్బరామయ్యగారి అధ్యక్షులుగా, పొణకా సుబ్రహ్మణ్యంగారిగారు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. —ఒ. వి.

* * *

## సైదాపురం హైస్కూలు

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడు హైస్కూలు చతుర్థ వార్షికోత్సవం 11 తేదీ గూడూరు ఛేర్మన్ శ్రీ పసుపులేటి సిద్ధయ్య నాయుడుగారి అధ్యక్షతన జరిగింది. గూడూరు హైస్కూలు తెలుగు పండితులు శ్రీ స్వయంపాకుల వెంకటరమణశర్మగారు మాతృభాషాభివృద్ధి విద్యార్థుల కర్తవ్యాన్నిగూర్చి వుపన్యసించారు.

పురవాసులు స్కూలు అభివృద్ధికి యింకనూ కృషిచేసేవిడల తాము తోడ్పడగలమని అధ్యక్షులు శ్రీ సిద్ధయ్యనాయుడుగారు వాగ్దానం గావించిరి. ఆటలపోటీలు, విచిత్ర వేషధారణయందు గెలుపొందినవారికి అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టిరి.

ప్రధానోపాధ్యాయులు శ్రీ శంకరయ్యగారి వందన సమర్పణంతో సభ ముగిసింది.

— వెంకట కృష్ణా

* * *

## కొత్త వంగల్లు సర్వోదయం

18 తేది శ్రీ కోలాలక్ష్మీ చిన్నయ్యగారి అధ్యక్షతనజరిగిన బహిరంగసభలో సర్వోదయ సమాజం స్థాపింపబడింది. దానికి చక్కా బల రామయ్యగారు అధ్యక్షులుగా, బత్తెన నారాయణరెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగా, మరొక పదునాల్గుమంది సభ్యులతో ఒక కమిటీగూడా ఏర్పాటైంది.

అధ్యక్షులు చిన్నయ్యగారు సర్వోదయ ఆశయాన్నిగూర్చి, సమాజ ఆవశ్యకతనుగూర్చి వుపన్యసించారు. —తేమూల శేశలయ్య

* * *

## తప్పిపోయిన పశువుల పోబడి

వడిరకం కోడె ఒకటి, ఎద్దొకటి తప్పించుకొనివచ్చి మూడుమాసాలనుండి తనవద్ద వున్నవని, సరియైన గుర్తులు రుజువుపరచి వాటిని తీసుకొని పోవచ్చునని వడమలపాలెం (సిద్ధిపురం పోష్టు) షేక్ ఖాదర్ హుసేన్ తెలియజేస్తున్నాడు.

* * *

## బుచ్చి వార్తలు

క్రొత్త ప్రెసిడెంటు శ్రీ తూనకూరు గోపాలరెడ్డిగారికి 13 తేది గిరిజా సినిమా హాలులో సన్మానం జరిగింది. తేనీటివిందు అనంతరం, హైస్కూలు హెడ్మాస్టరు పేరేటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగినసభలో కె. వి. శివరావు, రాఘవయ్య, బలిజ నాయుడు, శితాపతిరావు, వంగయ్యగారలు క్రొత్త అధ్యక్షుని అభినందించారు. పౌరుల తరఫున పంచరత్నాలు సమర్పింపబడినవి. అధ్యక్షులు, సభ్యుల అభినందనలకు కృతజ్ఞత తెలిపారు

12 తేది పోస్టల్ వుద్యోగుల పక్షాన 'జాయింటు ఫ్రంటు' సహాయార్థం, 'వాసంతం' అనే నాటకం, కుమారి వాసంతి ద్వారాను, నీలగిరుకంత అనే పోస్టకం జరిగాయి. సినీనటుడు శ్రీ ఎన్. టి. రామారావుగారు అధ్యక్షత వహించారు నాటకం, పోస్టకం రుచించలేదని ప్రేక్షకుల అభిప్రాయం. నృత్యంమాత్రం కన్నులపండువుగా వుండినది. రామారావుగారు కళను గూర్చి వుపన్యసించారు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారుగూడా మాట్లాడారు. నాటకాన్ని ప్రదర్శించిన నెల్లూరు యంగ్ ఆర్టిస్ట్సు అసోసేషన్ వారికి, వాసంతికి పెండేషీల్డు, పతకములను రామారావుగారి చేతిమీదుగా బహూకరించిరి. —మా. వి.

* * *

## వరగలి అసోసేషన్

వరగలి భారతలక్ష్మి అసోసేషన్ సమావేశం 19 తేది, జరిగి, నూతన అధ్యక్షులుగా శ్రీ శేషారెడ్డి కోదండరామిరెడ్డిగారి నెన్నుకున్నారు —ఆచార్యులు

## అన్నమేడు పంచాయతీ

అన్నమేడు పంచాయితీకి జరిగిన ఎన్నికలు శ్రీ శేషూరు జేజునోపాలరెడ్డిగారు అధ్యక్షులుగా, జలదంకి శేషు రెడ్డిగారు వుపాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి

## బుచ్చిపంచాయితీ ఎన్నిక

## శేషారెడ్డి జవాబుకు సమాధానం

( 8 వ పేజి తరువ )

కారణం యీ ఎలెక్షన్ నిమిత్తం తామెగాక పొటుకూరునుంచి చంద్రశేఖరరెడ్డి, పెనుబల్లినుంచి దొడ్లా లక్ష్మారెడ్డిగార్లుగూడ వచ్చి నిలబడి పనిచేయడం, ఎలెక్షను నాడు దొడ్లవారి తల మనుషులు పేద్యగాంద్రులుగూడ ఎలక్షను బవిలో నిరుగ్నులు గావడం, యీ శేషారెడ్డిగారి ఎలక్షను చిహ్నం దొడ్లావారి మనుష్యుల చిహ్నము ఒకటిగానే వుండడం, దొడ్లావారి గుమస్తాలు ఏజంట్లుగా వుండడం, చక్కా పాపులోచ్చిన వెంకన్నారు రెడ్డిగారి లారీకూడ శేషారెడ్డి ఎలక్షను పనిచేయడం, ఓట్లు తమపక్షంగా యివ్వలేదనే అనుమానంతో కేవాలయ కార్యకర్తను, వగైరాలను దొడ్లావారు బెదిరించడం, 6,10 వార్డులవారిని ఓటివ్వకుంటే గుడిసెలు వేసి కేస్తామని బెదిరిస్తే 24 తేదిన మీటింగులో ఆసిటయ్య ఆవిషయాన్ని వైటపెట్టడం, ఆ ఓటర్లుండే ప్రదేశం దొడ్లవారిది కాదని, అది పి డబ్ల్యు. డి. స్థలమని కాపున వాళ్లకేమీ సంబంధం లేదని అధ్యక్షులు బహిరంగ పరచడం యీమున్న గు విషయాలన్నీ దొడ్లావారు శేషారెడ్డి పక్షాన గాఢంగా పనిచేసినారు అనే దానికి ప్రబల నిదర్శనాలుగా వున్నప్పుడు, యీ విషయాలు గ్రామస్థులందరికి తెలిసినవిగా వున్నప్పుడు వీటిని మధ్యపరచి వారి నైతిక సహాయం మాత్రమే కోరినామనడం, బయట ప్రపంచానికి కళ్లుమూయడంగాని మరొకటి గాదు. దొడ్ల లక్ష్మీనరసారెడ్డిగారు శేషారెడ్డి ఎలాగయిన ఎలెక్షను నాడు ఉండదాన్ని సమర్థిస్తూ ఆయన పనిచేయడానికి రాలేదని ఇక్కడ యేమీ జరుగుతుందనే భయంతో వారిని రప్పించబడ్డట్లు శేషారెడ్డిగారు వ్రాస్తారు. వేంకటూరు గోపాలరెడ్డిగారు రెండో పక్షం వారు ఏమొచెప్తారనే భయంతో అక్కడకు పోలీసు సహాయంగూడ కోరబడినది. లక్ష్మారెడ్డిగారు పైకారణంతో రప్పించబడ్డారే నిజమైతే మూడు రాత్రులుగూడ కాలపారంలో ఆయన ఉండవలసిన అవసరమేమి? లక్ష్మారెడ్డిగారుమాత్రం అదేకారణంగానా? అసలు దీనికి సమాధానం చెప్పవలసింది దొడ్లావారుగాని శేషారెడ్డిగారు గాదే! మేరెందుకీరకు బట్టింది? గతప్రార్థనం దొడ్లావారికక్ష, అధ్యక్షులి కాలంలో బోర్డుపట్ల తెలుగులు దుర్విని యోగమైన సంగతి యీ శేషారెడ్డిగారికి బాగా తెలుసునే. తప్రచారంతో రెండుకు ఒక మాత్రగూడా చెప్పలేనో కారణం చెప్పమంది ఇవన్నీ తిరగదోడుకోవడం అనవసరం. ఎలెక్షను జరిగిపోయినతర్వాత ఏపార్టీవారు ఎవరి పనిచేసినయన్నా, ఏ ఓటరు యెవరికి ఓటు వేసియున్నా, యిదంతా ఆదినంతోనే మరచిపోయి అందరు ఐక్యంతో గ్రామ పరిపాలనకు తోడ్పడి వ్యవహరించవలసి యుంటుంది 7, 8, 9 వార్డుల ఓటర్లవిషయంలో నాకు ఎవరికి ఓటుచేసియున్నా ఆవిషయాల ప్రసక్తి, పెట్టకొండా మరచిపోవలసిందని కొడ్లవారిని గూడ కోరుతున్నాను.

—నిష్పాక్షిక పౌరుడు.

* * *

ఈ పంచాయతి ఎన్నికలగూర్చి వాద ప్రతివాదాలు యికమీదట ప్రకటింపబడవు. —సం. ఆ. రై.

ముఖ్యవార్తలు

# రావణాసురుని గెలుపు!

జాతి వివక్షణతో భారతీయులను, ఆఫ్రికనులను శిక్షించుచున్న రావణాసురుడు మలాన్ పార్టీ ఎన్నికలలో విజయంపొందింది. కాని రాజ్యాంగాన్ని మార్చుటకు అవసరమైన బలం జాతీయపార్టీకి రాలేదు. ప్రతిపక్ష నాయకుడు మాత్రం, తమ పార్టీ మలాన్‌తో ఏ విషయంలో సహకరించబోదని స్పష్టంచేసి, మంచి వాత పెట్టాడు.

\+ + +

## కమ్యూనిస్టులకు సున్న!

ఏడు మాసాల వ్యవధిలో జరిగిన జపాన్ ఎన్నికలలో ప్రధానిగావుండిన యోషిదా పక్షం మెజారిటీని కోల్పోయింది. కాని అధిక సంఖ్యాబలంగల ఏకైక పక్షంగా మాత్రం అది వచ్చింది. మొత్తం 466 లో ప్రధాని పక్షానికి 198, సోషలిస్టులకు 138, ప్రోగ్రెసివ్ పార్టీకి 76 స్థానాలు వచ్చాయి. కమ్యూనిస్టుపార్టీకి మాత్రం శూన్యానుసారం మిగిలింది!

\+ + +

## డిగ్రీలపై మోజు తగ్గింపు

కొన్ని ప్రత్యేక పదవులకుతప్ప, ఇతర ప్రభుత్వోద్యోగాలకు డిగ్రీల నిర్బంధాన్ని తొలగించ కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదట. అంటే డిగ్రీలపై మోజు తగ్గించి, శక్తిసామర్థ్యాలకు విలువనిస్తుందన్న మాట!

\+ + +

## సెభాస్ మొరార్జీ!

ఇండియాలోకంతా ఎక్కువ ప్రచారంగల "టైమ్స్ ఆఫ్ ఇండియా" అనే బొంబాయి దిన పత్రికకు ప్రభుత్వమిచ్చిన సౌకర్యాలన్నిటిని ఆ రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసింది. సభాహక్కులకు భంగకరంగా ఆ పత్రిక వ్రాసిన సంపాదకీయమే యీ చర్యకు కారణం. పాత బ్రిటిష్, నేటి డాల్మియా పెత్తనంక్రింద దేశానికి యీ పత్రికచేసే సేవేమీలేదని ముఖ్యమంత్రి మొరార్జీ నిర్భయంగా, నిర్మొగమాటంగా ప్రకటించాడు. శెభాష్! మొరార్జీ.

\+ + +

## ఇదేనా వ్యక్తిస్వాతంత్ర్యం?

మొన్న కమ్యూనిస్టుల రైతుమహాసభ ఒకటి పెదవడ్లపూడిలో జరిగింది. సభ అయిపోయిన తర్వాత, సభకువచ్చిన ప్రతినిధులు కమ్యూనిస్టు జండాలు పట్టుకొని రైలుపట్టాలకడ్డంగా నిలబడి, రైలును నిర్బంధంగా ఆపి, అందులో ఎక్కి వైరాగి ప్రయాణం సాగించారట. ఎంత అసభ్యంగావుందో చూడండి యీ చర్య. ఇది కాబోలు కమ్యూనిస్టులు వాంఛించే వ్యక్తిస్వాతంత్ర్యం! సిగ్గు! సిగ్గు!!

\+ + +

## అస్పృశ్యతా నిర్మూలన

అస్పృశ్యతా నిర్మూలనకు, భారతదేశానికంతటికి వర్తించునట్లుగా, కేంద్రప్రభుత్వం యీ సంవత్సరం ఒక శాసనం చేస్తుందని కేంద్ర మంత్రి ప్రకటించాడు. మద్రాసులాంటి కొన్ని రాష్ట్రాలలో తప్ప అస్పృశ్యత నేరంగా పరిగణింప బడడంలేదు.

\+ + +

## బియ్యం రాయబారం

మనదేశంలో పుష్కలంగా ఉన్న బర్మాకు అవసరమైన వస్తువులను ఆదేశానికి యిచ్చి, వాటికి బదులు బియ్యం తెచ్చుకునే ఏర్పాటునుగూర్చి సంప్రదించుటకు కేంద్రఆహారమంత్రి కిద్వాయ్ రంగూన్‌కు రాయబారం వెళ్ళాడు. ఈ సంవత్సరం దిగుమతి చేసుకోవలసిన ఆహార ధాన్యాలు 29 లక్షల టన్నులనుండి 24 లక్షలకే తగ్గిస్తున్నామని ఆహారమంత్రి ప్రకటించాడు. ఈ సంవత్సరాంతాన యిదివరకెప్పుడూ లేనంత మిగులు వుంటుందట.

\+ + +

## జాతీయనాయకులెవరు?

జాతీయనాయకులంటే గాంధి, నెహ్రూ, పటేల్, ఇండియా ప్రెసిడెంటులని, వారి చిత్రపటాలే జాతీయ నాయకుల చిత్రపటాల క్రిందకు వస్తాయని, వాటిని మాత్రమే స్థానిక సంస్థలు వాటి ఖర్చుతో ప్రతిష్ఠించుకోవచ్చునని మద్రాసు మంత్రివర్గం నిర్ణయించింది.

\+ + +

## హైదరాబాద్ మేయరు

హైదరాబాద్ మేయరుగా మూడవసారి ఆంధ్రపితామహ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిప్యూటీమేయరుగూడా పాతవారే ఎన్నికయ్యారు.

# జిల్లా హేండులూం బోర్డు

### జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన.

నెల్లూరుజిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నలమోతు గోపాలకృష్ణయ్యగారు క్రింది ప్రకటన గావిస్తున్నారు:-

నెల్లూరు జిల్లా హేండ్‌లూమ్ బోర్డును ఏర్పాటుచేస్తూ మద్రాసు ప్రభుత్వము తే 1–4–1953 గల డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ వారి జి. ఓ. యమ్. యస్. నెం 1554 గల వుత్తరువు చేసారు. సదరు వుత్తరువు ననుసరించి సదరు బోర్డుకు (1) నెల్లూరుజిల్లా కలెక్టరును అధ్యక్షులుగాను, (2) నార్తుసర్కిల్ కో ఆపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రారు, (3) సౌత్ సర్కిల్ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు, ఎక్స్ అఫిషియో సభ్యులుగాను, (4) ప్రాథమిక చేనేత సహకార సంఘాల ప్రతినిధిగా శ్రీ కుమ్మలచెర్ల రంగయ్యగారిని, (5) కవర్తపు లక్ష్మీనరసింహం (కందుకూరుగ్రామం) గారిని, (6) శ్రీ. శ్రీరాం చలమయ్య (వెంకటగిరి టవున్) గార్లను సహకారేతర చేనేత పారిశ్రామికుల ప్రతినిధులుగాను, (7) నూలువర్తకుల ప్రతినిధిగా శ్రీ సి. వి రెడ్డి బి. ఏ. బి యల్ గారిని, (8) మాస్టరు వీవర్సు చేనేతవస్త్ర వర్తకుల ప్రతినిధిగా శ్రీ సైన మల్లయ్య (కోవూరు) గారిని సభ్యులుగా నియమించారు. జిల్లాలోని సీనియర్ డిప్యూటీ రిజిస్ట్రారు బోర్డు వుపాధ్యక్షులుగాను, టెక్స్‌టయిల్ కంట్రోలు ఆఫీసరు బోర్డు కార్యదర్శిగాను వ్యవహరింతురు.

జిల్లాలోని చేనేతపరిశ్రమకు సంబంధించిన స్థానిక సమస్యలు, చేనేతవస్త్రాలు, చేనేతపారిశ్రామికులు, మాస్టరు వీవర్సు, రంగుఅద్దకము చేయు వారియొక్క ఉచితమైన కోర్కెలు సేకరించుట, సాంకేతికాభివృద్ధికి తగిన సూచనలు చేయుట, పరిశ్రమకవసరమైన నూలు యితర ముడిపదార్థముల అవసరములను పరిశీలించుట, చేనేతవస్త్రముల సరియైన ప్రమాణము (స్టాండర్డు నిర్ణయము) గూర్చి, వివిధ కేంద్రములలో వస్త్రోత్పత్తికి సంబంధించి కాలమాన, గుణ, పరిమాణముల ప్రమాణాలను గూర్చియు, చేనేతవస్త్ర వ్యాపారములో ప్రచారముద్వారా ప్రదర్శనములద్వారా ప్రోత్సాహమొనర్చుటగూర్చి మరియు జాతీయార్థిక వ్యవస్థలో ప్రధానశక్తిగా చేనేత పరిశ్రమ మనుటకు కవసరమైన యితర కార్యములనుగూర్చి మద్రాసు చేనేత బోర్డుకు సలహాలనొసంగుటయే సదరు బోర్డుయొక్క ముఖ్య కర్తవ్యములుగా నున్నవి.

బోర్డుయొక్క ప్రథమ సమావేశము కలెక్టరు ఆఫీసులో బహుశా మేనెల ప్రథమవారములో జరుగునని తెలియుచున్నది.

కాని జిల్లాలో ప్రముఖ చేనేత నాయకుడు శ్రీ తిరువీధుల రామకృష్ణయ్యకు బోర్డులో ప్రాతినిధ్యము లేకపోవుటనుగూర్చి చేనేత వర్గాలు ఆశ్చర్యమును వెలిబుచ్చుచున్నారు. ప్రభుత్వము గమనించి యీలోటును త్వరలో తీర్చగలదని ఆశిస్తున్నాము.

# ఎస్టేట్ డ్యూటీబిల్లుపరిశీలన

(2 వ పేజీ తరువాయి)

వీరవారికి తమ జీవితకాలములోనే కానుకల మూలాన సంక్రమింపజేయ ప్రయత్నించటము, అందుమూలాన పన్ను చెల్లించకుండా తప్పించుకోవడమునకు వచ్చు. అందువలన ఇంగ్లండులో అమలులోనున్న లెగసీ డ్యూటీవంటి పన్నులో వ్యక్తుల జీవితకాలములో యిచ్చిన కానుకలపైన కూడా విధిస్తేతప్ప యెస్టేటుడ్యూటీని విధించడములోని వుద్దేశము పూర్తిగా నెరవేరదు.

మన ప్రభుత్వము యెస్టేటు డ్యూటి విధించడములో రెండు వుద్దేశములను ప్రకటించింది. ఒకటి ప్రభుత్వాదాయాన్ని వృద్ధిచేయడము. రెండవది వ్యక్తులమధ్య ఆస్తుల విషయంలో వున్న భేదాలను తగ్గించడము. ప్రభుత్వానికి ఆదాయము యిప్పటి పన్నుమూలానకూడ వస్తుంది. కాని రెండవ వుద్దేశము నెరవేరాలంటే ప్రభుత్వము యిప్పుడు వుద్దేశించిన యెస్టేటు డ్యూటీతో ఆగకూడదు. రిగ్నానో స్కీములో సూచించబడినంత తీవ్రమైన రేట్లను అవలంభించకపోయినా కనీసము పన్నువిధించే పద్ధతైనా ఆ విధంగా మార్చి, యెస్టేటు డ్యూటీలో వారసత్వపు పన్ను, యెస్టేటు డ్యూటీవిషయంలో యేరేట్లను అవలంభిస్తారో ఆ రేట్లలోనే లెగసీ డ్యూటీ విధించవలసి వుంటుంది.

# బొట్లగూడూరు పంచాయితీ

### సభ్యులను రాజీనామా యివ్వమని కమ్యూనిస్టుల నిర్బంధం

బొట్లగూడూరు పంచాయితీకి ఎన్నికైన కాంగ్రెస్ సభ్యులను రాజీనామా యివ్వమని కమ్యూనిస్టులు నిర్బంధిస్తున్నారు. నెహ్రూ పోటీచేసినా గెలువదని బడాయిలు కొట్టిన కమ్యూనిస్టుల గ్రామాలలో కాంగ్రెస్‌వాదులు రావడం వారికి తీరని అవమానకరంగా వున్నట్లున్నది. పెత్తందార్లంటే ఎగిరి పడే కమ్యూనిస్టులకు యిప్పుడు వారు కేంద్రములుగా కనిపిస్తున్నారు. రాజీనామాయివ్వమని పెద్దవారిచేత సిఫారసు చేయిస్తున్నారు. అట్లు రాజీనామా యివ్వని ఎడల ప్రెసిడెంటుకు కష్టనష్టాలు వస్తాయని బెదరిస్తున్నారు. ఓడిపోయిన కమ్యూనిస్టులు, గెల్చినవారిచేత రాజీనామా యిప్పించి, ఏమి చేయదలచినది చెప్పిన బాగుండేది.

కాంగ్రెస్ సంఘాలు ప్రభుత్వమూగూడా యీవిషయంలో పై పంచాయితీ సభ్యులకు తగిన రక్షణ కల్పించడ మవసరం.

—నిష్పక్షికుడు.

## బట్టలు కనుపడలేదు

★

ఒకటి: వల్లెడ. ఇంకొకటి వల్లెడ. రెండున్నూ మూడుమూరాలవి. రెంటికీకొంగుల మీద V గుర్తుగల దారముతో చేసియున్నవి. పోగొట్టి తెలిపినవారికి రూ 10/- లు బహుమానమిస్తాను. సుమారు 25 రోజులనుండి కనిపించడంలేదు.

—అల్లూరు వెంకటరమణారెడ్డి,
213, దండువారివీధి - నెల్లూరు.

## తెనాలి డి॥ ము॥ కోర్టులో

గుంటూరు సబ్‌కోర్టు వయిలు

S. C. 48 of 1949. E. P. 388 of 1952

కిడాంబి వెంకటవరదాచార్యులు —వాది.

(1) పులుగు వరసయ్య కుమారుడు నారాయణ
(2) బత్తుల సుబ్బయ్య డిటో బసవయ్య
(3) పులుగు వరసయ్య డిటో వీరయ్య
... —ప్రతివాదులు.

—: వాదితరపు పెద్యూలు :—

గుంటూరు డి॥ పొన్నూరు సబ్ డి॥ ఇలాకా వల్లభరావుపాలెం గ్రామంలోని 1, 3 ప్రతివాదులవారి జప్తుఅయి వేలంకావలసిన స్థిరాస్థివివరం:-

(1) సర్వే నెం 546/1 లెటరు రు 3–0–0 ల శిస్తుగల యక 2–0 లు పూరా నేరిమాగాణి భూమి సర్కారుకిమ్మతు రు 1000/- లు. గుంటూరు డి॥ పొన్నూరు సబ్ డి॥ ఇలాకా వుప్పరపాలెం గ్రామంలోని 2-వ ప్రతివాది వారి జప్తుఅయి వేలంకావలసిన స్థిరాస్తివివరం:- (2) డి॥ నెం 434/3 ల లెటరు యక 1–4 లు నేరి పూరా మాగాణిభూమిలో 2-వ ప్రతివాది సగంభాగం యక 0–52 లు నేరిమాగాణి భూమి సర్కారుకిమ్మతు రు 300/- లు. (తాకట్టుకులోబడి) (3) డి॥ నెం 434/7 ల లెటరు యక 0–23 లు పూరా నేరిమాగాణి భూమిలో 2-వ ప్రతివాది సగంభాగం యక 0–11½ లు నేరిమాగాణిభూమి సర్కారుకిమ్మతు రు 100/- లు (తాకట్టుకులోబడి) (4) డి॥ నెం 437/1 ల లెటరు యక 1–52 లు మింజాకులె[తూ] కటికల సుబ్బాయపంపు[ద] సూరపాటి పొలంపంపు[ప] పంటకాల్వ [ఉ] కుమ్మర వెంకటకృష్ణయ్య పంపు. యీ హద్దుల మధ్య యక 0–52 లు నేరిమాగాణి భూమిలో 2-వ ప్రతివాది సగంభాగం యక 0–26 లు నేరి మాగాణిభూమి. సర్కారుకిమ్మతు రు 313/- లు (తాకట్టుకులోబడి) వేలంవాయిదా 22–6–53.

—కిడాంబి కృష్ణమాచారం,
వాదితరపు అడ్వొకేట్.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. A. 496 of 1952. O. S. 21 of 1948

(2) కంఠం వీరస్వామినాయుడుభార్య హనుమాయమ్మ, పాకీజ - సెంటర్ D. C. T. C సత్యనారాయణపురం - బెజవాడ —వాది,
(1) అల్లూరి వరదరాజులునాయుడు వగైరాలు
... —ప్రతివాదులు.

1-వ ప్రతివాది ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా:- యీ కేసులో 2-వ వాదికి నోటీసులు జారీకానందున సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు పంపినందుకు జారీకానందున 2–5–53 తేదీకి వాయిదా వేసియున్నారు. ఆక్షేపణలున్న వాయిదా నాడు పగలు 10 గం॥కు పై కోర్టువారి యెదుట తెలుపుకోవలెను.

—డి. సుబ్రహ్మణ్యం,
1-వ ప్రతివాది అడ్వొకేట్.


## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరచందా | రు 6–8–0 |
| అర్ధసంవత్సరచందా | 3–4–0 |
| ఏది ప్రతి | 0–2–0 |

# తిక్కవరం రైతుల స్వయంకృషి

## పబ్లిక్ వర్క్సుమంత్రి రంగారెడ్డిగారి ప్రశంస

15 తేది కాలిబర్తిపాలెంలో జరిగిన జూబిలి రైతుమహాసభలో పాల్గొని, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ. రంగారెడ్డిగారు, 16 తేది నాడూరు కాలువ కాలోని మెట్ట, కడివేడు, తిక్కవరం, పాలిచర్లవారిపాలెం, ఓజిలి, మనుగొండ, పెదపరియ మున్నగు గ్రామాలు సంచరించిరి.

మెట్ట రైతులు చెరువు కాలువ చాలినంతలేనందున అవస్థపడుతున్నామని చెప్పుకున్నారు. మంత్రిగారు కాల్వను స్వయంగా చూచారు.

కడివేడులో చెరువ వరద కాల్వ మామిడి కాల్వనుండి ఏర్పాటుచేయవలసిందిగా చెప్పుకున్నారు. ఈ విషయం పరిశీలించవలసిందిగా ఇంజనీర్లకు మంత్రిగారు చెప్పారు.

తిక్కవరం రైతులు పంపుసెట్లవద్ద ఇంజన్లు పెట్టి, స్వయంగా కాలువ త్రవ్వుకొనివుండడం చూచి మంత్రిగారు ఆనందభరితులై, అందరు రైతులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రైతుల ఈ కృషినిగూర్చి మంత్రిగారు మద్రాసులోగూడా ప్రశంసించారు.

పాలిచర్లవారిపాలెం రైతులు మార్కాల పాడు చెరువును మరమ్మతు చేయించమని విజ్ఞప్తి సమర్పించారు.

ఓజిలి చెరువు విషయం చెప్పుకోగా, శ్రద్ధ వహించవలసిందిగా మంత్రిగారు ఇంజనీర్లను కోరిరి.

మనుగొండలో రోడ్డు వేయవలసిన అవసరాన్నిగూర్చి, చెరువుకు మామిడికాల్వనుండి కాల్వ త్రవ్వించవలసిన అవసరాన్నిగూర్చి విజ్ఞప్తి చేశారు. మద్దాలి, రుద్రవరం, కాపులూరు రైతులుకూడా మెమోరాండములు సమర్పించారు.

పెదపరియలో ఓజిలి రాజుపాలెం రైతులు ఒక నివేదిక సమర్పిస్తూ కాగడా పొలంక్రింద వున్న రహదారి ఎకరాలకు శిస్తు తొలగించవలసిందిగా కోరిరి. భవనగిరిపాలెం గ్రామస్థులు మంచినీళ్ళ బావినొకదాన్ని ఏర్పాటుచేయవలసిందిగా కోరిరి. పెదపరియవారు పోస్టాఫీసు కావాలని, చెరువు కాల్వ అవసరమని నివేదించారు. —— —మా. వి.

## పర్యాలోకనం

[3 వ పేజీకొరవ]

మంత్రివర్గంలోకి తీసుకోబడ్డ ఇక్బాల్ మహమ్మద్‌ఖాన్ పూర్వ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకప్పుడు కాంగ్రెస్‌వాది, అకుంఠిత దేశభక్తుడు, గాంధీజీ భక్తుడు. గఫార్‌ఖాన్ శిష్యుడు. కాని ఆవిడప ఎంత కరడుకట్టిన మతతత్వవాదియైంది మనకు తెలియనిదిగాదు. తాను ఆరాధించిన నాయకుని బంధించి, నానా హింసలు పెట్టుటకు వైరం వెనుదీయలేదు. అందువల్ల కేవలం వ్యక్తులనుబట్టి విధానాలు మారగలవని భ్రమించలేము కావునే సందేహం కలగడం సహజం.

కాని క్రొత్తమంత్రివర్గం యిండియాతో స్నేహ సహకారాలు నెరపి, అన్ని సమస్యలు శాంతియుతంగా, సౌహార్దంతో పరిష్కరించుకొనుటకు దోహదమిస్తే అది పాకిస్తానుకు శ్రేయస్కరం, భారతదేశానికి లాభకరం.

అలాంటి వాతావరణం కలుగనివాడు పలీ ముద్దీన్ను పెడబట్టిగెంటి, మహమ్మదాలీ వచ్చాడనే మాటవచ్చినదే క్రొత్తమంత్రివర్గానికి పాకిస్తానులోగాని, బయటగాని వర్చస్సుహానుభూతి మరేమివుండదు.

★

## కర్ణాటకుల ఆందోళన

భాషారాష్ట్ర ఆందోళనను యిక అరికట్టలేరు. అది న్యాయమైందని అందరూ అంగీకరించారు. కేవలం యిదివరలో సంయుక్తపార్లమెంటు సూచించినట్లు, ఆచరణలో, అనుభవంలోవున్న కొన్ని చిక్కులదృష్ట్యా, కొంతకాలం వాయిదా వేయడం సబబుగా వుంటుందేమోనని అభిప్రాయపడడం తప్ప, దాన్ని శాశ్వతంగా వెనుకకు నెట్టాలనికాదు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడబోతున్నది. అట్లనే కర్ణాటక రాష్ట్రంకూడా ఏర్పాటుగావాలనే ఆందోళనకూడా ప్రారంభమై తీవ్రరూపం దాల్చింది. శ్రీరాములులాగే కెంగళ్ గౌడ్ పాటిల్ అనే కాంగ్రెస్‌వాది ఆ సమస్యకు ఆత్మార్పణ గావించుటకు సంసిద్ధుడయ్యాడు. హుబ్లీలో పెద్ద పెట్టున అరాచక చర్యలు ప్రారంభమయ్యాయి. కాల్పులుగూడా జరుగవలసిన క్లిష్టపరిస్థితి ఏర్పడింది. కాని వెంటనే అది అదుపులోకివచ్చింది. రాష్ట్రకాంగ్రెస్ సంఘం 1954 అక్టోబరులోగా కర్ణాటకరాష్ట్రం ఏర్పరచాలని తీర్మానించింది. అంటే ఆంధ్రరాష్ట్రం అవతరించి, ఒకసంవత్సరం సాధకబాధకాలు, లాభనష్టాలు తేలినతర్వాత తమ రాష్ట్రనిర్మాణానికి కర్ణాటకులు పూనుకోవున్నారన్నమాట.

ఆంధ్రరాష్ట్రం ప్రస్తుతం ఒక్కరాష్ట్రానికి సంబంధించిన సమస్య. తెలుగువారు యితర రాష్ట్రాలలోగూడా ఎక్కువగావున్నా, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడగల ప్రదేశం మద్రాసు రాష్ట్రంలో ఒకటేవుంది. అందువల్లనే ఆంధ్రరాష్ట్రనిర్మాణం ఒక్కరాష్ట్ర సమస్య అయి, సులభంగా పరిష్కరించుటకు వీలవుతున్నది. కాని కర్ణాటకం విషయం అట్లాగాదు. ఏ ఒక్కరాష్ట్రంలోగూడా చెప్పదగినంత ఎక్కువ ప్రదేశంలేదు. బొంబాయి, మైసూరు, మద్రాసు, హైదరాబాద్ - వీటన్నిటిలో కర్ణాటక భాగాలున్నాయి. ఇప్పుడు కర్ణాటక రాష్ట్రాన్నేర్పరచాలంటే అది నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన ప్రశ్నగా వుంటుంది. అందువల్లనే యిది ఆంధ్రరాష్ట్రంకంటే చిక్కు సమస్య!

ప్రతిచోట ప్రభుత్వాన్ని లొంగదీయుటకు ఆందోళన, అరాచకచర్యలు ప్రబలమవుతున్నాయి. ఇది దేశపురోభివృద్ధికి ఎంతో ప్రమాదకరం. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానంతరం యితర భాషారాష్ట్ర నిర్మాణ ప్రయత్నం గూడా కొనసాగిస్తామని ప్రధాని నెహ్రూ హామీయిచ్చాడు. ఆంధ్రరాష్ట్ర పుణ్యమా అంటూ అన్ని భాషారాష్ట్రాలకు ముక్తకంఠంతో సమయం సమీపించింది. ఏదైనా ప్రధాని హామీని గౌరవించి భాషారాష్ట్ర ఆందోళన తీవ్రతరం గావించి, దేశపురోభివృద్ధిని భంగపరచడం వుచితంగాదు.

## ఆంధ్రరాష్ట్ర నిర్మాణ

### వార్తలు, విశేషాలు

● ఆంధ్ర, మద్రాసురాష్ట్రాల మధ్య వుద్యోగస్థుల పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఇండియా మంత్రివర్గ ప్రత్యేక కార్యదర్శి వై. ఎన్. సుక్తాంకర్ నియమింపబడ్డాడు. ఆయన తన బాధ్యతను ఢిల్లీనుంచే నెరవేరుస్తూ, అవసరమైనపుడు మద్రాసుకువచ్చిపోతాడట.

● బళ్ళారిజిల్లా విషయం ఎందరూ కలసి కేంద్రప్రభుత్వాన్ని తికమకచేస్తున్నారని, యిప్పటివరకు ఆంధ్రలో వుంటున్న ఆ జిల్లాను ఆంధ్రరాష్ట్రంలో చేర్చి, ఆ తర్వాత సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పు ప్రకారం పోవచ్చునని ప్రకాశం పంతులుగారు అభిప్రాయం వెలిబుచ్చారు.

● బళ్ళారితాలూకా భవిష్యత్తును గూర్చి విచారించి, మే 15 తేదిలోపుగ నివేదిక సమర్పించుటకు హైదరాబాద్ ప్రధాన న్యాయమూర్తి, శ్రీ లక్ష్మీశంకర్ మిశ్రా నియమితుడైనాడు. వాంఛూ కూడ నలకు జరిగిన గౌరవకు కీలక జరగనుంటే సంతోషిస్తాము.

## కౌన్సిల్ అవసరమా?

(మొదటి పేజీ కొరవ)

సభ్యులలో పెక్కుమంది, నిర్మొగమాటంగా చెప్పవలసివస్తే, ఏమాత్రం తగనివారే గాకుండా, వీరివల్ల సభకే అగౌరవమేమోననిపిస్తుంది. చదువు, సభ్యత, సంస్కృతి ఏమిలేకుండా, కేవలం వ్యాపారంకొరకు పదవులు కావలెననుకునే వారికి యిది ఆశ్రయమిస్తున్నదేమో! ఇలాంటి సభ్యులతో కౌన్సిల్లు వుండడంకంటే, లేకుండడమే గౌరవప్రదం.

రాయబారం పెట్టిన వారికి ప్రధాని ఏమి సమాధానం చెప్పాడో తెలియడంలేదు, ఇలాంటి ముఖ్యసమస్యలు వచ్చినపుడు ఆంధ్ర కాంగ్రెస్ సంఘం సమావేశమై దీర్ఘంగా చర్చించి, ఒకనిర్ణయం తీసుకొని దాన్ని పైవారికి తెలుపడం వుచితంగా వుంటుంది గాని, ఎవరికి వారుగా అభిప్రాయాలు వెలిబుచ్చడం బాగులేదు.

కౌన్సిలు లేకపోయినా తమ్ము కౌన్సిలుసభ్యులుగా చేయమన్న రాయబారవర్గ సభ్యుల ఆశే దనకు సానుభూతిని కనపరుస్తూ, ఏవిధంగానూ వుపయోగంలేని కౌన్సిలు ఆంధ్రదేశానికి అనవసరమని అభిప్రాయపడుతున్నాము.

## రామతీర్థం కాల్వలు

(మొదటి పేజీ కొరవ)

స్థలు రచ్చిపోయి పట్టపురాళెంవారితో మర్మణ పడ్డారని, పరిస్థితి విషమించగా, అదుపులోకి తెచ్చుటకు రెండుపార్టీ కు పోలీసులు వైకాల్పు రని తెలుస్తున్నది. కాల్పులవల్ల ఎవ్వరూ గాయపడలేదుగాని, ఘర్షణలోమాత్రం కొంతమందికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది. విరవ లూరు సబ్‌యిన్స్పెక్టరు మాత్రం చాల సమర్థనీయంగా వ్యవహరించాడట.

కాటంరెడ్డి సీతారామరెడ్డి యీ పరిస్థితి చూచి, తప్పించుకొని బయటపడ్డట్లు తెలుస్తున్నది. —— —మా. వి.


నేడు మొదలు! విశాలాంధ్రంతటా

సుప్రసిద్ధ తమిళదేశ గాయక సార్వభౌముడు

త్యాగరాజభాగవతార్ మొదటిసారిగా తెలుగులో పాడిన

కృష్ణా పిక్చర్సు వారి



అమరకవి : (తెలుగు)

వెంకటేశ్వర టాకీస్ .... నెల్లూరు

| | | | |
|---|---|---|---|
| శ్రీరామా | —విజయవాడ | సరస్వతి | —గుంటూరు |
| ప్రభాత్ | —విజయనగరం | ప్రభాత్ | —బళ్ళారి |
| మినర్వా | —విశాఖపట్నం | సరస్వతి | —కడప |
| వెంకటేశ్వర | —తెనాలి | చిత్రా | —సికిందరాబాద్ |
| | | లక్ష్మి | —వరంగల్ |

ప్రమియా రిలీజు...


Printed and Publishedby N.Sree Ramc murthy, at the Zamin Ryot Power Press, 179 Thipparajuvari St. Nellore.